నవతెలంగాణ
1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం 13 మే 2023



పడకేసిన ప్యాడి క్లీనర్ మిషన్లు

- రైతులను దోచుకుంటున్న ప్రైవేటు ప్యాడీక్లీనర్ యజమానులు
- ప్రభుత్వ ప్యాడీ క్లీనర్లకు మరమ్మతులు చేయించడంలో అధికారుల నిర్లక్ష్యం

నవతెలంగాణ-మద్దూరు

అకాల వడగండ్ల వర్షానికి రైతులు పంట నష్టపోయారు. అరకొర పంట చేలల్లో మిగిలి ఉన్న వరిని కోసి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి తాలు పడదామంటే ప్రభుత్వం నుంచి వచ్చిన ప్యాడీక్లీనర్ మిషిన్లు లేకపోవడంతో రైతులు ప్రైవేట్ ప్యాడి మిషన్ల ద్వారా తాలును పట్టుకుంటున్నారు. మద్దూరు దూల్మిట్ట మండలంలోని అన్ని గ్రామాలలో ఐకేపీ పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. దాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం అందించిన ప్యాడీ క్లీనర్ మిషన్లకు చిన్నచిన్న రిపేర్లు ఉన్నా అధికారులు మరమ్మతులు చేయించడం లేదు. దీంతో అక్కడక్కడ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రైవేటు ప్యాడీక్లీనర్ యజమానులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో యదేచ్ఛగా ధాన్యాన్ని పట్టేందుకు రైతుల నుండి గంటకు రూ.700 నుంచి రూ.800 వసూలు చేసుకుంటున్నారు. ప్రభుత్వం అందించిన ప్యాడీక్లీనర్ మిషన్లకు మరమ్మతులు చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు, అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని రైతులు ఎ ఆరోపిస్తున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించాల్సిన రెవెన్యూ అధికారులు సైతం దాన్యం కొనుగోలు కేంద్రాలలో పర్యటించిన పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం పంపిణీ చేసిన ప్యాడి క్లీనర్ మిషన్లను మరమ్మతులు చేయించి అందుబాటులోకి తీసుకురావాలని రైతులు కోరుతున్నారు.

సమ్మె ఉధృతం

- స్పందించని సర్కార్ తీరుపై జీపీఎస్, ఓపీఎస్‌ల ఆగ్రహం
- జీపీఎస్ సోనీ ఆత్మహత్య కలకలం
- వినూత్న రీతిలో పోరాటం
- ప్రొబిషన్ పీరియడ్ గడువు ముగిసినా రెగ్యులర్ చేయని వైనం
- 15 రోజులుగా పంచాయతీ కార్యదర్శుల సమ్మె
- పంచాయతీల్లో పడకేస్తున్న పనులు

పంచాయతీ జూనియర్ కార్యదర్శుల సమ్మె ఉధృతమవుతోంది. సర్కార్ స్పందించకపోవడంతో కలత చెందిన జీపీఎస్ సోనీ ఆత్మహత్య చేసుకున్న సంఘటన కలకలం సృష్టించింది. తమ న్యాయమైన డిమాండ్లను సాధించుకునే వరకు సమ్మె నుంచి వైదొలిగేది లేదంటూ జీపీఎస్, ఓపీఎస్‌లు వినూత్న రీతిలో పోరాడుతున్నారు. 15 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం కనీసం చర్చలకు కూడా పిలవకపోవడంతో తాడోపేడో తేల్చుకుంటామంటూ జీపీఎస్‌లు తమ పోరాటాన్ని ఉధృతం చేస్తున్నారు. ప్రొబిషన్ పిరియడ్ ముగిసినందున రెగ్యులర్ చేయాలని జరుగుతున్న సమ్మె పోరాటానికి సీపీఐఎం, సీఐటీయూ మద్దతుగా నిలుస్తున్నాయి.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రతి గ్రామ పంచాయతీకి ఒక కార్యదర్శిని నియమించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శుల్ని నియమించింది. రాష్ట్ర వ్యాప్తంగా 2018లో 9,353 జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పోస్టులను భర్తీ చేశారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రొబిషన్ పిరియడ్ 2 ఏళ్లు కాగా పంచాయతీ కార్యదర్శులకు మాత్రం మూడేళ్లుగా నిర్ణయించి విధుల్లోకి తీసుకుంది. నియమించిన తర్వాత ప్రొబిషన్ సమయంలో ప్రతి నెలా రూ.15 వేల వేతనం ఇచ్చారు. 2021 ఏప్రిల్‌తో ప్రొబిషన్ పిరియడ్ పూర్తయ్యే ఆరు నెలల ముందు మరో సంవత్సరం పాటు పెంచింది. ఈ ఏడాది ఏప్రిల్ 12వ తేదీతో నాలుగేళ్ల పిరియడ్ కూడా పూర్తవ్వడంతో రూ. వేతనాల్ని రూ.28729 పెంచారు. వేతనం పెంచిన ప్రభుత్వం సర్వీస్ రెగ్యులరైజ్ చేసే విషయంలో మాత్రం ముందుకెళ్లలేదు. ఇన్నాళ్లుగా ఓపిక బట్టిన జీపీఎస్, ఓపీఎస్‌లు పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును కలిసి విన్నవించారు. అయినా సరే స్పందన రాకపోయే సరికి జీపీఎస్, ఓపీఎస్‌లు సమ్మె నోటీసు ఇచ్చారు. ప్రభుత్వం కనీసం చర్చలకు కూడా పిలవకుండా నిర్లక్ష్యం చేయడంతో అనివార్య పరిస్థితుల్లో సమ్మెకు దిగాల్సి వచ్చింది.

15 రోజులుగా సమ్మె పోరాటం

ప్రొబిషన్ పిరియడ్ ముగిసినందున



రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె 15 రోజులకు చేరింది. ఎంపీడీఓ కార్యాలయాల ముందు శిబిరాలేసుకుని సమ్మె చేశారు. అయినా స్పందన రాకపోయే సరికి ఆర్డీఓ కేంద్రాల్లో జిల్లా కేంద్రంలో ఆందోళనలు చేశారు. నారాయణఖేడ్, జహీరాబాద్, ఆందోల్, సంగారెడ్డి, పటాన్‌చెరు ప్రాంతాల్లో రోజుకో పద్ధతిలో నిరసన వ్యక్తం చేస్తున్నారు. మోకాళ్ల మీద నిల్చోని నిరసన తెలిపారు. చెవిలో పూలు పెట్టుకుని నిరసన చేశారు. శుక్రవారం మహాత్మగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, తెలంగాణ తల్లి, జయశంకర్‌ల చిత్రపటాలకు పూల మాలలు వేసి వినతిపత్రాలు అందజేశారు. వివిధ రాజకీయ పార్టీలు, ట్రేడ్ యూనియన్ల మద్దతు కోరారు. ప్రభుత్వం స్పందించకపోవడంతో తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని జీపీఎస్, ఓపీఎస్‌లు చెబుతున్నారు.

పంచాయతీల్లో పడకేసిన పనులు

పీజీఎస్, ఓపీఎస్‌లు సమ్మె చేస్తుండడంతో గ్రామాల్లో పనులన్నీ పడకేశాయి. పంచాయతీ జూనియర్ కార్యదర్శులు విధుల్లో లేకపోవడం వల్ల సర్పంచ్‌లు కూడా ఏలాంటి పనులు చేయలేకపోతున్నారు. ముఖ్యంగా గ్రామరాల్లో పారిశుద్యం, తాగునీరు, వివిద ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ఇంటి నిర్మాణ అనుమతులు, పన్నుల వసూళ్ళ, గ్రామ పంచాయతీల నిర్వాహణ వంటి పనుల్లో తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పలువురు సర్పంచులు పేర్కొంటున్నారు. ఇప్పటికే పంచాయతీలకు 8 నెలలుగా బిల్లులు రాకపోవడంతో సర్పంచులు కూడా ఆందోళన బాటపట్టారు. జీపీల్లో నిధుల్లేకపోవడం, కార్యదర్శులు విధుల్లో లేకపోవడంతో ఏ పనీ జరగట్లేదంటున్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని వెంటనే సమ్మెను విరమింప చేయాలని కోరుతున్నారు.

సమస్యను పరిష్కరించాలి

జీపీఎస్‌లు, ఓపీఎస్‌లు చేపట్టిన సమ్మెను విరమింపచేసి వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి. ప్రభుత్వం మొండి వైఖరితో పోవద్దు. ఉద్యోగులు సమ్మె చేస్తుంటే సంబంధిత శాఖ మంత్రి, అధికారులు చర్చలకు పిలిచి మాట్లాడాల్సిన బాధ్యత ఉంది. సమస్యను పరిష్కరించకపోగా సమ్మెలో ఉన్న జీపీఎస్, ఓపీఎస్‌లను బెదిరించడం సరైందికాదు. సమ్మె పోరాటం హక్కు. ఆ హక్కును హరించేలా ప్రభుత్వం వ్యవహారించడం పద్ధతి కాదు. ఇప్పటికే పలువురు జీపీఎస్‌లో ఆందోళనకు గురై ఆత్మహత్యలు చేసుకున్నారు. పరిస్థితి అదుపుతప్పకముందే సమస్యలను పరిష్కరించాలి.

– జి.సాయిలు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి

ధర్నాకు దిగిన సర్పంచులు

- సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

సర్పంచుల సమస్యలను పరిష్కరించి, పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి ఆలేటి రజిత యాదగిరి మాట్లాడుతూ సర్పంచులు గ్రామాభివృద్ధి కోసం లక్షల రూపాయలు అప్పులు చేసి అభివృద్ధి పనులు చేస్తే ప్రభుత్వం బిల్లులు విడుదల చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. అప్పులు చేసిన సర్పంచులు ఆత్మహత్యలే శరణ్యంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్టేట్ సెంట్రల్ ఫండ్స్ నుంచి నిధులు 9 నెలలు గడుస్తున్న జమ కాకపోవడంతో గ్రామంలో కిందిస్థాయి సిబ్బందికి జీతాలు ఇవ్వలేక



గ్రామపంచాయతీ కరెంటు బిల్లులు కట్టలేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. సర్పంచుల సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి సిద్ధమవుతామని అన్నారు. కార్యక్రమంలో జిల్లాలోని ఆయా గ్రామాల సర్పంచులు శ్రీనివాస్, లతా మధుసూదన్ రెడ్డి, చెరుకు రమణారెడ్డి, తాడూరు రవీందర్ ,సనాది సబితా భాస్కర్, శివకుమార్, బండి శ్రీనివాస్, లావణ్య నరసింహారెడ్డి, కొనాయిపల్లి సురేందర్ రెడ్డి, రాజు ,శ్యామల కుమార్, స్వప్న పూర్ణ, కేత కనకరాజు పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధిని.. కళ్లుండి చూడలేని కబోది బీజేపీ

- బండి తొండి కూతలు మానుకో
- తెలంగాణ దేశానికే రోల్‌మోడల్
- కేంద్రం ఇవ్వాల్సిన బకాయి నిధుల్ని తెచ్చే దమ్ముందా
- ఉమ్మడి మెదక్‌లో వ్యవసాయ, పారిశ్రామికాభివృద్ధి
- విలేకర్ల సమావేశంలో చింత ప్రభాకర్, మాణిక్యరావు, క్రాంతికిరణ్



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ సుభిక్షంగా ఉండాలనే లక్ష్యంతో కేసీఆర్ తపనతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుంటే బీజేపీ వాళ్లు కళ్లుండి చూడలేని కబోదుల్లా వ్యవహరిస్తున్నారని రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్, బీఆర్ఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చింత ప్రభాకర్ అన్నారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాణిక్యరావు, చంటి క్రాంతికిరణ్‌తో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీజేపీ సంగారెడ్డిలో నిర్వహించిన నిరుద్యోగ మార్చ్‌లో ఆ పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్ సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ గురించి కారు కూతలు కూయడాన్ని బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ దేశానికి రోల్‌మోడల్‌గా ఉందన్నారు. ఇక్కడ అమలవుతున్న మిషన్‌భగీరథ, రైతు బంధు పథకాన్ని కేంద్రం కాపీ కొట్టిందని గుర్తు చేశారు. నిరుద్యోగుల గురించి మాట్లాడే అర్హత బీజేపీకి లేదన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని చెప్పిన ప్రధాని మోడీ తొమ్మిదేళ్లల్లో ఒక్క ఉద్యోగం ఇవ్వకపోగా లక్షలాది మంది ఉద్యోగాలు పోయే విధంగా ప్రభుత్వ రంగ సంస్థల్ని కారుచౌకగా అమ్మేస్తున్నాడని విమర్శించారు. ఎమ్మెల్యేలు మాణిక్యరావు, క్రాంతికిరణ్ మాట్లాడుతూ తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి కోటి ఎకరాలు సాగులోకి తెచ్చి రైతులకు వ్యవసాయాన్ని పండుగగా మార్చిన కేసీఆర్ గురించి బీజేపీ విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. నల్లచట్టాలు తెచ్చి రైతుల్ని వ్యవసాయానికి దూరం చేసి కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు ప్రయత్నించిన బీజేపీకి రైతుల గురించి మాట్లాడే అర్హతలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుందని, బీజేపీ మాత్రం అదాని, అంబానీ కోసం పనిచేస్తుందని విమర్శించారు. రాష్ట్రానికి రావాల్సిన లక్షా 90 వేల కోట్ల బకాయి నిధుల్ని కేంద్రం నుంచి తెచ్చే దమ్ము బీజేపీ ఎంపీలకు ఉందా ప్రశ్నించారు. ఆ దైర్యం ఉంటే నిధులిప్పించి మాట్లాడాలని సూచించారు. కేసీఆర్ నిరుద్యోగులకు ఇస్తున్న ఉద్యోగ అవకాశాలను చూసి బీజేపీ ఓర్వలేకపోతుందన్నారు. తెలంగాణ ఉద్యమలో లేని బండి సంజయ్ ఉద్యమకారులైన కేసీఆర్, హరీశ్‌రావు, కేటీఆర్ గురించి మాట్లాడే నైతికత ఎక్కడిదని నిలదీశారు. నిరుద్యోగుల పట్ల ప్రేమ ఉంటే కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న ఖాళీలను భర్తి చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌పై అవాకులు చవాకులు పేలితే చూస్తూ సహించేది లేదని హెచ్చరించారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ఏం ఇచ్చిందో చెప్పే దమ్ములేని బీజేపీ నాయకులు నిరుద్యోగుల పేరిట షోలు చేస్తున్నారని విమర్శించారు. బీజేపీ కపట బుద్ధి తెలిసిన తెలంగాణ నిరుద్యోగులు బండి సంజయ్ తొండి కూతల్ని నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యవసాయ, పారిశ్రామిక రంగంలో ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. నిమ్జ్ ప్రాజెక్టు పూర్తయితే జహీరాబాద్ మరో పునా మాదిరి అభివృద్ధి చెందనుందన్నారు. పటాన్‌చెరు, సంగారెడ్డి ప్రాంతంలో ఎన్నో పరిశ్రమలు విస్తరిస్తున్నాయని, తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయన్నారు. అవినీతి గురించి మాట్లాడే ముందు కర్ణాటకలో బీజేపీ మంత్రులు 50 శాతం కమీషన్లు పుచ్చుకుని రాజీనామాలు చేసిన సంగతి మర్చిపోవద్దని సూచించారు. ఈ సమావేశంలో డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నరహరిరెడ్డి, సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, డాక్టర్ శ్రీహరి, బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి నర్సింహులు, పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తల మృతి

- అనాథలైన పిల్లలు
- రహింగూడ తండాలో విషాదఛాయలు

నవ తెలంగాణ నర్సాపూర్

రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు మృతి చెందిన సంఘటన నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామ శివారులో మెదక్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై శుక్రవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో చోటుచేసుకుంది. ఎస్ఐ శివకుమార్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. చిలిపిచెడు మండలం రహింగూడ తండాకు చెందిన సునావత్ రవి నాయక్(38) శివంపేట మండలం పిల్లుట్ల ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. భార్య అమృత(33)తో కలిసి తన సొంత గ్రామమైన రహింగూడ నుంచి గ్లామర్ బైక్‌పై నర్సాపూర్ వస్తున్నారు. మార్గమధ్యంలో రెడ్డిపల్లి గేటు సమీపంలోకి రాగానే ఎదురుగా వస్తున్న డీసీఎం బైక్‌ను ఢీ కొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న ఉపాధ్యాయుడు రవి నాయక్, అతడి భార్య అమృత కింద పడడంతో వారి తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు.

మృత్యువులో వీడని భార్యాభర్తల బంధం

నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రధానోపాధ్యాయుడు రవి నాయక్, అతడి భార్య అమృత మృతి చెందారు. మృత్యువులోనూ భార్యాభర్తల బంధం వీడలేదు.







అనాథలైన పిల్లలు

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు రవి నాయక్, అతడి భార్య మృతి చెందడంతో వారి పిల్లలు అనాథలయ్యారు. మృతులకు కృష్ణప్రియ(11), కూతురు, సాయి ధనుష్(8) కొడుకు ఉన్నారు. తల్లిదండ్రులు మృతి చెందడంతో ఆ పిల్లలు అనాథలయ్యారు. నాథలైన పిల్లలను చూసి తండావాసులు కన్నీరు మున్నీరయ్యారు.



రైతు సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి









మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి

నవతెలంగాణ- గజ్వేల్

రైతు సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్ మండలం పిడిచెడు, కొలుగూర్, జాలిగామ, గిరిపల్లి, అక్కారం, కొడకండ్ల గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పిలుపుమేరకు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని వారు తెలిపారు. గతంలో రైతు సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతుల కోసం రైతు బంధువు, రైతు బీమా, రుణమాఫీ తదితర పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకొచ్చారన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి, జడ్పిటిసి పంగ మల్లేశం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మైనార్టీ నాయకులు హైమద్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట: రైతులు నష్టాలపాలు కాకుండా ఉండేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, పిఏ సీఎస్ చైర్మన్ కె.హరికృష్ణ రెడ్డి అన్నారు. శుక్రవా రం మండలంలోని ఘనపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎంపీటీసీ కొమ్ము శరత్ తో కలిసి ప్రారంభించారు.రైతులు ప్రయివేటు వ్యాపారులకు ధాన్యం విక్రయిస్తే నష్టాల పాలవుతారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుందని సూచించారు. కార్యక్రమంలో ఎంపిటిసి కొమ్ము శరత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిషన్,సీసీ శ్రీనివాస్, ఏపీఎం మగ్దుం అలీ, టీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కుంభా ల శ్రీనివాస్, యూత్ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, గణేష్, స్వామీ, శ్రీను, హమాలీలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట: కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, పిఏసీఎస్ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని చందాపూర్‌లో సర్పంచ్ బొడ్డు నర్సింలు తో కలిసి ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు ఆరుగాలం కష్ట పడివని పండించిన వరి ధాన్యం ప్రభుత్వ కొను గోలు కేంద్రంలో అమ్ముకొని రైతులు మద్దతు పొందాలని సూచించారు. ఉపసర్పంచ్ రామచంద్రం, ఏపీఎం మగ్దుం అలీ, సీసీ,సిఏ, వివో లీడర్లు,రైతులు షాదుల్లా, రమేష్ గౌడ్, చందా సత్తయ్య, మాజీ సర్పంచ్ బెజగామా కిష్టయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్, మాజీ సర్పంచ్ నరిశెట్టి మల్లేశం, సిరిసిల్ల బాలచందర్, హమాలి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ మిరు దొడ్డి : అక్బర్పేట్ బొంపల్లి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలని సర్పంచ్ పన్యాల వెంకటరెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు చాట్లపల్లి బాల మల్లేశం గౌడ్ అన్నారు. శుక్రవారం అక్బర్పేట్ బొంపల్లి మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి గ్రామాలలో ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మకుండా నేరుగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోని దాన్ని విక్రయించాలని రైతులు తమ ధాన్యాన్ని కల్లాల దగ్గర ఆరబెట్టుకుని ఐకెపి కేంద్రంలో విక్రయించుకోవాలని అన్నారు ఏ గ్రేడు 2060 బి గ్రేడు 2040 రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం ధాన్యాన్ని అమ్ముకోవాలని వారన్నారు. కో-ఆపరేటివ్ డైరెక్టర్ ఈరమైన నర్సింహులు రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు లింగాల రాజు రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామగల మల్లేశం సిసి భాస్కర్ వివో లీడర్ అశ్విని సిఏలు వినోద శైలజ రైతులు రెడ్డిపల్లి నరసింహారెడ్డి సత్యనారాయణ రెడ్డి రాంరెడ్డి నరసింహారెడ్డి గోపాల్ రెడ్డి రెడ్డిపల్లి యాదవ రెడ్డి అనంతుల నాచగిరి రంగరమైన నర్సింలు వీరమైన నర్సింలు బైకరి నర్సింలు జంగం వెంకటయ్య బి.రాములు తోడంగల్ పోశయ్య మైసిగళ్ల నరసయ్య పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు బకాయిలు చెల్లించాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహులు
- కలెక్టర్ కార్యాలయం ఎదుట కార్మికుల ధర్నా

నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలో ఉపాధి హామీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డీఆర్‌డీఓ పీడీ శ్రీనివాసరావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సిములు మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో కూలీలు ఉపాధి హామీ పని చేసుకుంటూ జీవనం కొనసాగిద్దామనుకుంటే ప్రభుత్వాలు నాలుగు నెలల నుంచి ఉపాధి డబ్బులు ఇవ్వకపోవడంతో కూలీల కుటుంబాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రికార్డు తేగానే డొక్కాడ నటువంటి కూలీలకు 15 రోజుల్లోపు ఉపాధి హామీ బకాయిలు ఇవ్వాలని చట్టం చెబుతున్నా సంబంధిత అధికారుల



నిర్లక్ష్యంతో డబ్బులు రావడం లేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డబ్బులు విడుదల చేయడం లేదని చెబుతున్నారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించి వెంటనే డబ్బులను కూలీల దగ్గరికి వచ్చేలా చూడాలని అన్నారు. 15 రోజులలోపు డబ్బులు ఇవ్వకుంటే సంబంధిత అధికారుల జీతంలో నుంచి కోత విధించి కూలీలకు ఇవ్వాలని చట్టం చెబుతోందన్నారు. వెంటనే నాలుగు నెలల కూలీ డబ్బులు చెల్లించాలని, లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా కూలీలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు శేఖర్, సుజాత, అమృతమ్మ, నరసింహులు, నసీమా బేగం, అంజమ్మ, అంజయ్య,మాన్ సింగ్, సోనీ భాయ్, శాలిని పాల్గొన్నారు.

వీఓఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

నవతెలంగాణ జోగిపేట


ఐకేపీ వీఓఏల తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం రెండు రోజుల కార్యక్రమంలో భాగంగా సీఎం కేసీఆర్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావులకు పోస్టు కార్డులు రాసి నిరసన వ్యక్తం చేశారు. అందోలు మండలములో 26వ రోజుకు నిరవధిక సమ్మె చెరుకుంది. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) లో గ్రామ స్థాయిలో గత 20 సంవత్సరాలుగా పని చేస్తు, గ్రామాలలో మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఏదగడానికి, అలాగే ప్రభుత్వము తీసుకు వచ్చిన అన్ని సంక్షేమ పథకాలు విజయవంతం చేయడానికి ఎంతో కృషి చేస్తున్న ప్రభుత్వము నుంచి రూ.3900 గౌరవ వేతనం ఇస్తున్నారు. ఎంతో మంది వీ ఓ ఏ లు ప్రమాదాల వలన మరణిస్తున్నారు. ఇన్సూరెన్స్ లేక వచ్చే వేతనం సరిపోక వీ ఓ ఏ లు ఆర్థిక ఇబ్బందులు పడుచున్నారు. మా సమస్యలు పరిష్కరించి, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, ఐడీ కార్డులు ఇవ్వాలని, యూనిఫాం ఇవ్వాలని, కనీస వేతనం అమలు చేయాలని, అలాగే ప్రతి వీ ఓ ఏ కు 10 లక్షల భీమా సౌకర్యం, ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, గ్రేడింగ్ విధానం తొలగించి, ప్రతి నెల రెగ్యులర్ గా వేతనాలు చెల్లించాలని కార్డులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ వీ ఓ ఏ ల అధ్యక్షులు మల్లన్న, కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి విజయ, వీ ఓ ఏ లు హర్ష, లక్ష్మి, కవిత, అనిత, రేణుక, సువర్ణ , లాయక్ అలీ, ఎండి అఫ్సర్, వీరమని, ఎం. అశోక్, లక్ష్మణ్, అబ్దుల్ ఫహీం, చంద్రిక, భాగయ్య , బి.అశోక్,పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ -గజ్వేల్ : గజ్వేల్ నియోజకవర్గంలో ఐకేపీ





వీవోఏల సమ్మె 5వ రోజుకు చేరింది. రాష్ట్ర ముఖ్యమంత్రికి ఉత్తరాలు రాశారు. ఈ సందర్భంగా ఐకేపీ వీవోఏల సంఘం మండలాల అధ్యక్షులు నికిత, రుక్మిణి, కనుకయ్య మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలోని డ్వాక్రా మహిళలందరికీ రుణాలు ఇప్పించడంలో బ్యాంకు సమస్యలు పరిష్కరించడం కోసం నిరంతరం పని చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామ సమైక్య సంఘాల ద్వారా ప్రజలందరికీ చేరవేసే విధంగా కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో రాజు మహేష్ యాదగిరి,మమత, అరుణ, శ్రీనివాస్ రెడ్డి, బిక్షపతి, కల్పనా రేణుక సంతోష వసంత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఉజ్వల జూనియర్ కళాశాల విద్యార్థులను సన్మానించిన చింత ప్రభాకర్



నవతెలంగాణ-సదాశివపేట

ఇటీవలే విడుదలైన ఇంటర్ ఫలితాలలో స్టేట్ ర్యాంకులు, టౌన్ ర్యాంకులు సాధించిన ఉజ్వల జూనియర్ కళాశాల విద్యార్థులను రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ శుక్ర వారం క్యాంప్ కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ మంచి విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో ఎదగాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ ప్రస్తుత కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం, మండల అధ్యక్షుడు పెద్ద గొల్ల ఆంజనేయులు, పట్టణ యువత అధ్యక్షుడు ప్రేమ్, కళాశాల ప్రిన్సిపాల్ కుచి శ్రీనివాస్,కళాశాల కరస్పాండెంట్ పోల వెంకటేశం, డైరెక్టర్ రెడ్డి ,అమరేందర్ రెడ్డి నాయకులు కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

నాదులాపూర్ చెరువులో చేపల మృత్యువాత



- ఆందోళనలో మత్స్యకారులు

నవతెలంగాణ జోగిపేట

అందోల్ మండల పరిధిలోని నాదులాపూర్ గ్రామ పటేల్ చెరువులో గత రెండు రోజులుగా చేపలు మృత్యువాత పడుతున్నాయి. దీంతో గ్రామ మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. గురువారం మధ్యాహ్నం సుమారుగా 2 వేలు చేపల వరకు నీళ్ల పైకి తేలడంతో వాటిని తీసివేశారు. శుక్రవారం ఉదయం కూడా సుమారుగా 3 వేల చేపలు వరకు మృత్యువాత పడి నీళ్ల పైకి తేలాయి. దీంతో ఏమైందో అర్థం కాని పరిస్థితుల్లో మత్స్యకారులు మత్స్యశాఖ అధికారులకు సమాచారం అందించిన వారు గ్రామానికి రాలేదని తెలిసింది. చెరువులోని నీటిని పరీక్షించేందుకు తీసుకొని రావాలని సంగారెడ్డి అధికారులు చెప్పడంతో గ్రామ మత్స్యశాఖ అధ్యక్షులు రాజు మరికొంతమంది మధ్యాహ్నం సంగారెడ్డికి నీటిని తీసుకొని వెళ్లారు. చెరువులో సుమారుగా 50 నుంచి 60 వేల చేపలు ఉన్నాయని, ఎలా చనిపోతున్నాయో అర్థం కావడం లేదని రాజు తెలిపారు.

జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత



నవతెలంగాణ-ఐడిఎ బొల్లారం

జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో పదో తరగతి మొదటి బ్యాచ్‌లో వంద శాతం ఫలితాలు సాధించారని స్కూల్ డైరెక్టర్ సతీష్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను, సహకరించిన తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్మిత, వైస్ ప్రిన్సిపాల్ నాగమణి, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ తహసీల్దార్ ఉప తహసీల్దార్ బదిలీ?

నవ తెలంగాణ - న్యాల్ కల్

తహసీల్దార్ ఆంటోనీ, డిప్యూటీ తహసీల్దార్ విజయలక్ష్మి బదిలీ అయినట్లు తెలిసింది. తహసీల్దార్‌ను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి, డిప్యూటీ తహసీల్దార్ విజయలక్ష్మిని కోహీర్ మండలానికి బదిలీ చేస్తున్నట్లు సమాచారం.

వైఎస్ఆర్టీపీలో చేరికలు



నవతెలంగాణ -సదాశివపేట

సంగారెడ్డి నియోజకవర్గం సదాశివపేట్ మండలం నిజాంపూర్ గ్రామంలో ఈరోజు వైయస్ఆర్ తెలంగాణ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ లక్ష్మారెడ్డి, సాయినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో యువకులు భారీ సంఖ్యలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ సాయినాథ్ రెడ్డి గారు యువనాయకులు గంగులు, కుమార్, గౌస్ మరియు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలకు కాంగ్రెస్ నాయకుల హాజరు



నవతెలంగాణ-నారాయణఖేడ్

ఖేడ్ మండలంలోని పోతాన్ పల్లి గ్రామానికి చెందిన అంజయ్యయాదవ్ కుమారుడి వివాహానికి హాజరై వధూవరులను పి.సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆశీర్వదించారు. కార్యక్రమంలో పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ ఆల్లబక్షి గ్రామ నాయకులు పాల్గొన్నారు.

పూజా కార్యక్రమంతో విగ్రహ ప్రతిష్ఠ



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని చినిగేపల్లి గ్రామంలో తుల్జా భవానీమాత దేవతల విగ్రహ ప్రతిష్టాపన పరమ పూజ జగదీశ్వర్ మాత చేతుల మీదుగా నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు.

వివాహ వేడుకల్లో మాజీ ఎంపీ సురేష్‌షెట్కార్



నవతెలంగాణ-నారాయణఖేడ్

మండలంలోని వెంకటాపూర్ కిసాన్ నాయక్ తండాకు చెందిన బాబు నాయక్ కూతురు వివాహానికి పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ సురేష్ షెట్కార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఖేడ్ మండల్ కాంగ్రెస్ అధ్యక్షులు తాహేర్ సుభాష్ రావ్ , మాణిక్ రావు పాటి ల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బోరంచ మాజీ సర్పంచ్ బైండ్ల నారాయణ, బి ఎస్ వీర్ శెట్టి.తదితరులు పాల్గొన్నారు.

నల్ల పోచమ్మ, ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన



నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల మండల పరిధిలోని బొంతపల్లి గ్రామంలో నల్లపోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన, వీరన్న గూడెం గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి, పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు అనంతరం బొంతపల్లి లో మైనార్టీ సోదరులకు ఆశిర్‌ఖానా నిర్మాణ పనులను మండల ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పిటిసి కుమార్ గౌడ్, సర్పంచ్ లు ఆలేటి నవీన శ్రీనివాస్ రెడ్డి,పోన్నబోయిన మమతా వేణు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

రామ మందిర నిర్మాణానికి విరాళం



నవతెలంగాణ-జోగిపేట

సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలోని పెద్దా రెడ్డి పేట గ్రామంలో నూతనంగా రామ మందిర్ నిర్మాణానికి రాష్ట్ర టీఆర్ఎస్ బీఆర్ఎస్ నాయకులు మఠం బిక్షపతి సొంతంగా రూ.2 లక్షలను విరాళంగా అందజేశారు. శుక్రవారం గ్రామ సర్పంచ్ సతీష్ కు నగదును అందించారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ అందోల్ నియోజకవర్గం లో దేవాలయాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని ఆయన తెలిపారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో దేవాలయాల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరికి దైవచింతన కలిగి ఉండాలని ఆయన సూచించారు. గ్రామంలో రామ మందిరం నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సర్పంచ్ సతీష్ కు సూచించారు. గ్రామంలో నిర్మిస్తున్న రామ మందిరానికి బిక్షపతి అందించిన విరాళానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఎంఈఓ కార్యాలయాన్ని సందర్శించిన డీఈఓ



నవతెలంగాణ-రామచంద్రాపురం

సంగారెడ్డి జిల్లా నూతన డీఈవోగా పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు శుక్రవారం రామచంద్రాపురంలోని ఎంఈఓ కార్యాలయాన్ని సందర్శించారు. అక్కడ జరుగుతున్న స్టూడెంట్స్ అప్డేషన్ వర్క్ మరియు ఇతర వివరాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మొదటిసారి రామచంద్రాపురం విచ్చేసిన డీఈఓ ను ఎంఈఓ జెమినీ కుమారి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ ముంబై హైవే రోడ్డుపై కల్వరి టెంపుల్ వద్ద శుక్రవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి(60) మృతి చెందినట్లు పట్టణ ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం వ్యక్తి ప్యాంటు బ్లూ షర్ట్ ధరించి ఉన్నాడు బైపాస్ రోడ్డు నుండి వెళ్తున్నటువంటి గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాన్ని స్థానిక కమ్యూనిటీ వైద్యశాలలో భద్రపరిచినట్లు తెలిపారు ఎవరైనా గుర్తిస్తే నేరుగా పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

కర్ణాటక రిజల్ట్స్‌పై బెట్టింగ్ల హోరు



నవతెలంగాణ-జహీరాబాద్

కర్ణాటక రాష్ట్ర ఎన్నికలు హెూరాహెూరీగా జరిగిన విషయం తెలిసిందే. ఈ నెల 13వ తేదీన ఎన్నికల ఫలితాలు రానున్న సరిహద్దు జహీరాబాద్ ప్రాంతాల్లో బెట్టింగ్ల హెూరు కొనసాగుతోంది. కాంగ్రెస్ పార్టీ గెలుస్తున్నట్లు మెజారిటీ సర్వేలు తెలపడంతో బిజెపి కాంగ్రెస్ పార్టీ లకు చెందిన ప్రముఖులతోపాటు వివిధ వ్యాపార రంగాల్లో పేరు ప్రఖ్యాతలుగాంచినటువంటి ప్రముఖులు కూడా ఆయా పార్టీల గెలుపులపై బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది. తెలంగాణ రాష్ట్రంలోని సరిహద్దు ప్రాంతమైన న్యాల్కల్ చిరాకుపల్లి మాడికి ప్రాంతాలలో నీ అడుగులలో ప్రత్యేకంగా శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలుస్తుంది. ఎన్నికల విధుల్లో నిమగ్నమైనటువంటి పోలీసులు పోలీసు అధికారులు బెట్టింగ్ల నిర్వహణ పట్ల పెద్దగా ఆసక్తి చూపకపోవడంతో బెట్టింగ్ నిర్వాహకుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్నట్లు తెలుస్తుంది ఈ విధమైనటువంటి సంఘటనలు జరిగినప్పుడు సరిహద్దు రాష్ట్రాల్లో ఉన్నటువంటి వివిధ శాఖల అధికారులు కఠినంగా వ్యవహరిస్తే తప్ప ఈ బెట్టింగ్ల వ్యవహారం పూర్తవద్దని అంటున్నారు.

రైతు సంక్షేమమే ధ్యేయం







నవతెలంగాణ-పుల్‌కల్

పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని రైతులు ఆరు గాళ్లు కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని తమ కొనుగోలు కేంద్రానికి తీసుకు వస్తే రెండు రోజుల్లోనే తూకం చేసి తమకు కేటాయించిన రైస్ మిల్లులకు తరలిస్తున్నామని పీఏసీఎస్ చైర్మన్ అనంతరావుకులకర్ణి అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తమ పరిధిలో ఉన్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తమ కేంద్రం వద్ద అన్ని రకాల వసతులు కల్పించామన్నారు అంతేకాకుండా తమ గ్రామ రైతులు ఏ ఒక్కరు నిరుత్సాహానికి గురికా వద్దన్నారు ప్రైవేటు వడ్డీ వ్యాపారులకు తమ ధాన్యాన్ని ప్రైవేటు వడ్డీ వ్యాపారులకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులు తమ దానాన్ని విక్రయించి అధిక లాభాలు పొందాలన్నారు అంతేకాకుండా తేమశాతం ప్రభుత్వ ఆదేశాల మేరకు 14 లేదా 15% ఉండాలని నిబంధనలు ఉన్నప్పటికీ తమ సొసైటీలో 17 శాతం వచ్చిన వడ్లను కొనుగోలు చేస్తున్నామని వారు అన్నారు దీనికి రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు గ తేడది పండించిన వరి రైతులకు తేమ సాకుతో అనేక రైతులను ఇబ్బందుల పాలు చేశారని ఆయన ఎద్దేవా చేశారు కానీ పుల్కల్ మండల కేంద్రంలో ఉన్న పిఎసిఎస్ కొలువలు కేంద్రంలో ప్రతి రైతును వారి కట్ల సుఖాలు తెలుసుకొని తమ కొనుగోలు కేంద్రానికి వచ్చిన వెంటనే అట్టి రైతుల ధాన్యాన్ని వెంటనే తూకం చేసి పై అధికారులకు సమాచారం అందిస్తున్నామని ఆయన అన్నారు ఇకముందు కూడా తమ మండలంలోని రైతులకు సమాన న్యాయం జరిగేటట్టు చూస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో పుల్కల్ పిఎసిఎస్ చైర్మన్ అనంతరావు కులకర్ణి సీఈఓ నాగయ్య కార్యాలయ సిబ్బంది భాస్కర్ రాజు పరు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక భావన గొప్ప మార్గం



నవతెలంగాణ-జిన్నారం

నేటి ఆధునిక సమాజంలో ఆధ్యాత్మిక భావన ఓ గొప్ప మార్గమని గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మికతను పెంపొందించడంలో దేవాలయాల నిర్మాణాలు ఎంతగానో దోహదం చేస్తున్నాయంటూ పటాన్చెరువు నియోజకవర్గం శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జిన్నారం మండల పరిధిలోని ఊట్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి దేవాలయం శుక్రవారం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు అయిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పటాన్చెరు నియోజకవర్గంలో ఇప్పటివరకు 170 కి పైగా దేవాలయాలను సొంత నిధులతో నిర్మించినట్లు చెప్పారు. భగవంతుడి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే జీఎంఆర్, సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేష్ గౌడ్ బృందానికి స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలుకుతూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్ ప్రభాకర్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, గ్రామ సర్పంచ్ ఆంజనేయులు, జిన్నారం మండల పరిషత్ ఉపాధ్యక్షులు గంగు రమేష్ ,ఉప సర్పంచ్ జింకల రవీందర్ , మాజీ సర్పంచులు జింకల శివరాజ్ వెంకటరామిరెడ్డి, ఆలయ కమిటీ ప్రతినిధులు, జాంగిరెడ్డి బృందం, రమేష్ లక్ష్మణ్, వివిధ గ్రామాల సర్పంచులు, జిన్నారం మండలం భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు రాజేష్, సోషల్ మీడియా అధ్యక్షులు భీమావు, గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రతినిధులు, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, నాయకులు బాశెట్టి గారి రాజు, బొంతపల్లి గణేష్, ప్రజాప్రతినిధులు, భక్తులు పరిసర గ్రామాల కు చెందిన వారు పాల్గొన్నారు.

ఘనంగా అందోల్ రంగనాథ స్వామి ఆలయ వార్షికోత్సవం



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండల కేంద్రంలో గల శ్రీ రంగనాథ స్వామి ఆలయ వార్షికోత్సవ కార్యక్రమంలో అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, పద్మావతి దంపతులు శుక్రవారం హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వారికి ఆలయ పూజారి శ్యామ్ నాథ్ శర్మ పూర్ణ కుంభం తో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులను పూలమాల, శాలువా తో సత్కరించి వేద పండితులు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆలయాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని, ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ నారాయణ, మాజీ బీఆర్ఎస్ అధ్యక్షుడు చాపల వెంకటేశం, ఆలయ నిర్వాహకులు రామకృష్ణ, సత్యం, మల్లేశం, మారుతి,,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి ఖబడ్దార్



నవతెలంగాణ-సిద్దిపేట

రేవంత్‌రెడ్డి యాదవుల వృత్తిని, జాతిని కించపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ, నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపి వెంటనే క్షమాపణలు చెప్పాలని యాదవ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రం లోని అంబేద్కర్ వద్ద అఖిల భారత యాదవ మహాసభ పట్టణ అధ్యక్షులు పయ్యావుల ఎల్లంయాదవ్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన సభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోచబోయిన శ్రీహరి యాదవ్ మాట్లాడుతూ దున్నపోతుల కాసేది, పేడ పిసికేది, మానవ నాగరికత అభివృద్ధి లో పాడిపంటలు, పశు పోషణ, వ్యవసాయం అభివృద్ధిలో భాగంగా సమాజం సంక్షేమమ్ కోసం చేసే పనులని అవమానిస్తూ, అనుచితంగా మాట్లాడటం రేవంత్ రెడ్డి కుసంస్కారానికి, అనాగరిక, అహంభావానికి నిదర్శనమని అన్నారు. ఆధిపత్యభావజాలం ఉన్నోడు పార్లమెంట్ సభ్యుడికి అనర్హుడన్నారు. ఒక జాతీయ పార్టీకి రాష్ట్ర అధ్యక్షులు గా ఉండి తన సామాజిక వర్గం మాత్రమే గొప్పదని, ఇటీవల అనేక సందర్భాల్లో మాట్లాడటం వారి విజ్ఞత కే వదిలేస్తున్నామన్నారు. కానీ నిజాయితీకి, ఆత్మగౌరవానికి కట్టుబడే మాజాతి జోలికొస్తే తగిన గుణపాఠం ప్రజాక్షేత్రంలో త్వరలోనే రుచి చూపిస్తామన్నారు. ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పకపోతే, ఎక్కడికక్కడ అడ్డుకొని తరిమికొడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మామిండ్ల ఐలయ్యయాదవ్, ఉమ్మడిజిల్లామాజీ అధ్యక్షులు పయ్యావుల రాములు యాదవ్, సిద్దిపేట అర్బన్ మండల అధ్యక్షులు చింతలకుమార్ యాదవ్, ఐతం రాజు యాదవ్, కాటుకనర్సింలు యాదవ్, బాలనర్సు యాదవ్, రాజబోయినపర్శరాములు యాదవ్, పుట్టవెంకట్ యాదవ్, నర్సింలు యాదవ్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

చిత్ర పరిశ్రమకు గజ్వేల్ అనుకూలం



నవతెలంగాణ-గజ్వేల్

చిత్ర పరిశ్రమకు కావాలసిన అన్ని లోకేషన్లతో ప్రాజెక్టులు, అనుకూలంగా ఉన్నాయని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు. గజ్వేల్‌లో శుక్రవారం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో పుర్వి చిత్రం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చిత్ర నిర్మాత పయ్యావుల గిరి,దర్శకులు కిరణ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం లో అనేక లోకేషన్లు ఏర్పాటు చేశారని చిత్ర పరిశ్రమ దర్శకులు, నిర్మాతలు గజ్వేల్ ప్రాంతంలోనే ఉన్నారని వారు చెప్పారు. గతంలో అనేక సినిమాలు నిర్మించిన నిర్మాతలు గజ్వేల్ లో ఉన్నారన్నారు. ప్రస్తుతం పూర్వీ చిత్రం కూడా గజ్వేల్ ప్రాంతంలో షుటింగ్ చేసుకొని ఉన్నదని ప్రజల ఆదరించాలన్నారు. పుర్వి చిత్రం నిర్మాత గిరి మాట్లాడుతూ సంజన ఫిల్మ్ వారి పుర్వి చిత్రం సస్పెన్స్ థ్రిల్లర్ తో పాటు,చక్కని కథాంశంతో నిర్మించిన చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తుందని సినిమా ఎక్కువ భాగం గజ్వేల్ పరిసర ప్రాంతాల్లో చిత్రీకరించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రవీణ్,హీరో మహేష్, హీరోయిన్ శృతి,కో డైరెక్టర్ అమీర్, రామ్,లక్ష్మణ్,సాయి,రాజు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఆహ్వాన పత్రిక అందజేత



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ లో శ్రీ మహంకాళి అమ్మవారి పునః ప్రతిష్టా మహోత్సవం ఈ నెల 22 నుండి 24 వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మొర్సు ప్రశాంత్ రెడ్డి, మొర్సు నర్సింహ్మా రెడ్డి, మొర్సు చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం శ్రీమహంకాళి దేవతా దివ్య ప్రతిష్టా మహోత్సవము ఆహ్వాన పత్రికను ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి కి, ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి కి,మర్కుక్ ప్రజాప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి, మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్,జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి,ఎంపీటీసి ఫోరం మండలాధ్యక్షులు రాజమైన కృష్ణ యాదవ్, నాచారం ఆలయ చైర్మన్ హరి పంతులు, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మదాసు శ్రీనివాస్, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, జ్ఞాన గుణ సాగర చారిట్రబుల్ చైర్మన్ సాయిని మహేష్, మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్,క్రిషి పామ్స్ అదినేత అమరసింహా,ఇనకొండ చంద్రారెడ్డి,కోండపోశమ్మ ఆలయ డైరెక్టర్ మాదవరెడ్డి,గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి బాబు యాదవ్, నాయకులు మొర్సు కర్ణాకర్ రెడ్డి,మేకల కనకయ్య ముదిరాజ్, తుమ్మల కనకయ్య,జి.గోపాల్ రెడ్డి, టి. అజయ్ రెడ్డి,సుర్వీ బాలనర్సయ్య, శ్రీనివాస్ గుప్తా, సతీష్ గౌడ్,దామోదర్ రెడ్డి,లింగ భాస్కర్ ముదిరాజ్,పుట్ట రవి ముదిరాజ్,పాపోల్ల రాజు,తదితరులున్నారు.

నిరుపేద వధువుకు పుస్తె మట్టెల పంపిణీ



నవ తెలంగాణ -దౌల్తాబాద్

ఏడాది క్రితమే తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా మారిన యువతి వివాహానికి పుస్తె మెట్టెలు అందజేసి పెళ్లి పెద్దగా నిలిచారు ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్. శుక్రవారం దౌల్తాబాద్ మండలం కోనాపూర్ గ్రామంలో నిరుపేద వధువు బండారు రేణుక వివాహానికి పుస్తె మెట్టెలు, పెళ్లి చీర అందజేశారు. రేణుకకు ఎల్లప్పుడు మా వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పుట్ట రాజు, కోశాధికారి మహమ్మద్ ఉమర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జీఎంఆర్ ఔదార్యం



- దివ్యాంగ విద్యార్థినికి ద్విచక్ర వాహనం అందజేత

నవతెలంగాణ జిన్నారం

జిన్నారం మండలంలోని పెద్దమ్మగూడెంకు చెందిన కొన్నే శృతి వికలాంగురాలు. కళాశాలకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే వెంటనే స్పందించి తన సొంత నిధులతో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశంగౌడ్‌తో కలిసి శుక్రవారం గిఫ్ట్ స్మైల్ కార్యక్రమం ద్వారా ద్విచక్ర వాహనాన్ని శృతికి అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే జీఎంఆర్ వెంట సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్, దినాన గ్రామపంచాయతీ సర్పంచ్ అంత్య రెడ్డి గారు లావణ్య శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ సంజీవ, గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రతినిధులు, వావిలాల పిఏసిఎస్ డైరెక్టర్ మోహన్, భారత రాష్ట్రపతి జిన్నారం మండల శాఖ అధ్యక్షులు రాజేష్, పలువురు పెద్దమ్మ గూడెం నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

సీఎం కప్ క్రీడలను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-జహీరాబాద్

ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు సీఎం కప్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎంపీపీ గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు మండల ప్రత్యేక అధికారిని వీణ కుమారి తెలిపారు. శుక్రవారం ఎంపీపీ కేరింత రెడ్డి ఛాంబర్ లో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈ క్రీడలకు ఎంపీపీలే చైర్మన్గా వ్యవహరిస్తారు అన్నారు .జాహిరాబాద్ చేర్మెన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుంది . ప్రతి గ్రామంలో నుండి సర్పంచులు ఎంపీటీసీలు పట్ల ఆసక్తి కలిగినటువంటి పేర్లను ఆదివారం వరకు వాట్సప్ ద్వారా పంపాలని విజ్ఞప్తి చేశారు. క్రీడలు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, లాంగ్‌జంప్, హైజంప్ తదితర పోటీలు ఉంటాయని తెలిపారు. జహీరాబాద్ మండలం నివాసులు, 15 నుండి 36 సంవత్సరం లోపు వారు పాల్గొనాలని తెలిపారు. బాలికల గురుకుల పాఠశాల రంజోల్‌లో ఉదయం 9 గంటలకు ప్రారంభిస్తామన్నారు. సమావేశంలో ఎంపీడీవో సుమతి ,ఎస్ఐ శ్రీకాంత్, ఎంఈఓ బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

20వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమం



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట మున్సిపల్ పరిధిలోని 20 వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆ వార్డ్ కౌన్సిలర్ చందర్ నాయక్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ గాయత్రి, ఏ ఎన్ ఎం భుమ్మమ్మ, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్, రాములు, నాగరత్నం గౌడ్, రవీంద్ర గౌడ్, సంతోష్, కాలనీ వాసులు రెడ్డిపల్లి బ్రహ్మయ్య, రమేశ్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ సోదరి కూతురు వివాహానికి కాంగ్రెస్ ప్రముఖుల హాజరు



నవతెలంగాణ-జహీరాబాద్

ఝరాసంగం మండల మాచర్లూర్ గ్రామ మాజీ సర్పంచ్ ముల్తాని సోదరుని కూతురు వివాహానికి మాజీ ఎంపీ సురేష్ శత్కర్ ఐటీ సెల్ అధ్యక్షులు మదన్మోహన్రావు పాటు వివిధ పార్టీల ప్రముఖులు పాల్గొన్నారు. గురువారం రాత్రి జహీరాబాద్ పట్టణంలోని ఎస్.కన్వెన్షన్ హాల్ లో జరిగిన ఝరాసంగం మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముల్తానీ సోదరుని కుమారై వివాహానికి మాజీ యం.పి.సురేష్ షెట్కార్,టీపీసీసీ నాయకులు వై.నరోత్తం ,రాష్ట్ర నాయకులు మదన్మోహన్ రావు లు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మండల, పట్టణ, పార్టీ అధ్యక్షులు హన్మంత్ రావు, రామలింగారెడ్డి, నర్సింహారెడ్డి,కె. నర్సింలు,కోహిర్ జడ్పిటిసి లు రాందాస్,వినీల నరేష్,మాజీ జడ్పిటిసి భాస్కర్ రెడ్డి, కీసర 50 లతోపాటు వివిధ సంఘాల నాయకులు పార్టీల నాయకులు అధికారులు తదితరులు హాజరయ్యారు.

ప్రమాదంలో గాయపడ్డ కార్మికుడికి వైద్య సహాయం



నవతెలంగాణ-ఐడిఎబొల్లారం

బొల్లారం మున్సిపల్ ప్రాంతంలో పోచమ్మ బస్తీకి చెందిన లక్ష్మణ్ గత రెండు సంవత్సరాల క్రితం పిపిఎల్ కంపెనీలో పని చేస్తున్నప్పుడు జరిగిన ప్రమాదంలో గాయపడ్డాడు. కాళ్లకు బలమైన గాయాలయ్యాయి. అప్పుడు కంపెనీ అధికారులు అతనికి హాస్పిటల్ తీసుకుపోయి చికిత్స అందించారు. డాక్టర్లు ఇతను నడవడానికి సమయం పడుతుందని చెప్పారు. కంపెనీ యజమానులు ఒక ఆరు నెలలు మాత్రమే అతనికి భోజనానికి అని అతని శాలరీ ఇవ్వడం జరిగింది. అతను పని చేస్తూ గాయాలపాలైన వ్యక్తికి కంపెనీ ఎలాంటి నష్ట పరిహారం అందించలేదు. ఇప్పుడు ఎవ్వరూ లేరు మాయమాటలు చెప్పి కంపెనీ యాజమాన్యం తప్పించుకుంది. లక్ష్మణ్ పరిస్థితి తెలుసుకున్న బొల్లారం మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆ కుటుంబానికి అండగా నిలబడ్డారు. ఆ కుటుంబానికి ఒక అన్నగా నేనున్నాను సాయం చేస్తానని చెప్పారు. అతన్ని తన సొంత వాహనంలో వైద్యం కోసం పంపించారు. వైద్య ఖర్చులు మొత్తం నేనే పెట్టుకుంటానని ఆ కుటుంబ సభ్యులకు చెప్పారు. ఆ కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

క్రీడా పోటీలపై అధికారులతో సమావేశం



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలో ఈ నెల 15, 16, 17వ తేదీలలో ఖోఖో, వాలీబాల్, కబడ్డీ మండల క్రీడా పోటీల ఏర్పాటుకై మండల అధికారులతో ఎంపిడిఓ కార్యాలయంలో ముఖ్య సమావేశం నిర్వహించారు. మండల ఎంపీడీవో వెంకట్ రెడ్డి మాట్లాడుతూ 15 నుంచి 36 సంవత్సరాలు వయసు వారు క్రీడల్లో పాల్గొనవచ్చని తెలిపారు. హద్నూర్ లోని ప్రభుత్వ పాఠశాల మైదానాన్ని స్థల పరిశీలన చేశారు. సమావేశంలో మండల స్పెషల్ ఆఫీసర్ రాఘవరావు, ఎంపీపీ అంజమ్మ, మండల విద్యాధికారి మారుతి రాథోడ్, పీఈటీలు , పంచాయతీ సెక్రెటరీ ఉన్నారు.



రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్ గౌడ్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమమే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలతో రైతులను ఆదుకుంటున్నారని తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు రావెల్లిలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల కోసం, రైతుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమన్నారు. రైతుల క్షేమం కోసం రైతు బంధు ఇచ్చే ప్రభుత్వం దేశం లో ఎక్కడా లేదని, రైతులు దయచేసి దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే వడ్లను అమ్మాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బానాపురం రాజు, బూర్గుల లావణ్య దుర్గా రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్ రెడ్డి, నాయకులు రైతులు ప్రజలు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



మండలంలోని గౌతోజిగుడ గ్రామానికి చెందిన చిన్నబల కనకమ్మ కూతురు అనూష వివాహ వేడుకల్లో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ హేమలత శేఖర్ గౌడ్‌తో పాటు సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్‌ల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు పంచమి రేణు కుమార్, వార్డు సభ్యులు ఆంజనేయులు, మాజీ ఎంపిటిసి నర్సయ్య, నాయకులు పొగాకు సత్యనారాయణ, నర్సింలు, మహేష్ స్వామి, చంద్రం, ఆనంద్, మైసయ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కూచన్‌పల్లి ఉప సర్పంచ్‌గా తలారి సత్యమ్మ ఏకగ్రీవ ఎన్నిక

ఉప సర్పంచ్ ఎన్నిక పత్రాలు అందజేసిన ఎంపీడీవో శ్రీరామ్



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

హవేలీ ఘనపూర్ మండలం కూచన్‌పల్లి గ్రామ ఉపసర్పంచ్ రాజీనామా చేయగా ఎన్నికల నోటిఫికేషన్ ద్వారా ఖాళీ ఏర్పడిన ఉప సర్పంచ్ పదవిని ఎంపీడీవో శ్రీరామ్ శుక్రవారం ఎన్నిక నిర్వహించారు. ఈ సమావేశానికి 10 మంది వార్డు సభ్యులలో 9 మంది హాజరైనారు. హాజరైన వారిలో కుకుట్ల బయ్యన్న రెండవ వార్డు సభ్యులు తలారి సత్యమ్మను ఎనిమిదవ వార్డు సభ్యులు ఉప సర్పంచ్‌గా ప్రతిపాదించారు. మన్నే యాదగిరి ఆరవ వార్డు సభ్యులు బలపరిచారు. ఒకే నామినేషన్ రావడంతో తలారి సత్యమ్మ ఎనిమిదవ వార్డు సభ్యులు ఉపసర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సర్పంచ్ దేవా గౌడ్ ఆధ్వర్యంలో నూతన ఉపసర్పంచ్ తలారి సత్యమ్మను వార్డు సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవ గౌడ్, ఇన్చార్జి ఎంపిఓ కవిత, పంచాయతీ కార్యదర్శి నయీం వార్డ్ సభ్యులు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారికి ఎల్ఓసీ వరం లాంటిది

ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

ఆరోగ్యపరంగా ఆపదలో ఉన్న వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎల్వోసి అందజేసి ఆదుకుంటున్నట్టు ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు మనోహరాబాద్ మండలంలోని కోనాయిపల్లి గ్రామానికి చెందిన కళమ్మకు అనారోగ్య కారణంగా నిమ్స్ ఆసుపత్రిలో చేరారు. ఆర్థిక స్తోమత లేకపోవడంతో రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి ప్రోత్సాహంతో రూ.2.50 లక్షల ఎల్ఓసిని అందజేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను కాకుండా ఆరోగ్యపరంగా ఎల్ ఓ సి, సీఎంఆర్ఎఫ్ ఇలాంటి వాటితో ఆదుకుంటున్నట్టు తెలిపారు సంక్షేమ పథకాలతో ఆదుకుంటున్న సీఎం కేసీఆర్‌కు ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కావేరిగారి భగవాన్ రెడ్డి, నాయకులు లక్ష్మారెడ్డిలతోపాటు లబ్దిదారులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే మదన్ రెడ్డి

నవతెలంగాణ-కౌల్దారం



మండల కేంద్రమైన కౌల్దారం గ్రామ సర్పంచ్ కరంటు ఉమా, రాజ గౌడ్ దంపతుల కూతురు సుష్మ, అభిలాష్ గౌడ్‌ల వివాహ వేడుకలు మండల కేంద్రం కౌల్దారంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం జరిగాయి. ఈ వివాహ వేడుకలకు నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జెడ్పీటీసీ

నవతెలంగాణ-టేక్మాల్



టేక్మాల్ మండల పరిధిలోని తంప్లూర్ గ్రామంలో ఐకేపీ డీఆర్డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా పరిషత్ సభ్యురాలు సర్వాణి సరోజ మల్లేషం ప్రారంభించారు. ప్రతి ఒక్కరి ధాన్యాన్ని, తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల సంగయ్య ఉప సర్పంచ్ ఖలీల్, ఎంపీటీసీ భూడాల భూమయ్య, ఏపీయం రామకృష్ణ, నాయకులు కర్రే మల్లేషం, తుకారాం గౌడ్, సర్వాణి సంగమేష్, సయ్యద్ రజాక్, వార్డు మెంబర్లు సర్వాణి లక్ష్మయ్య, నాయికోటి సాయిలు, ఐకేపీ సీసీ స్వరూప సీఎలు లక్ష్మి, కల్పన తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టుకు బయల్దేరిన హనుమాన్ స్వాములు

నవతెలంగాణ-నిజాంపేట



కల్వకుంట గ్రామానికి చెందిన అంజన్న స్వాములు 21 రోజుల పాటు కఠోర దీక్షను పూర్తి చేసుకొని మాల విరమణ నిమిత్తం కొండగట్టుకు శుక్రవారం బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుంచి స్వామి మాల వేస్తున్నామని, స్వామివారి దయతో గ్రామం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ స్వామి భక్తులు కల్వకుంట పిఎసిఎస్ చైర్మన్ అందే కొండల్ రెడ్డి, గురు స్వామి మహేందర్ గౌడ్, రవీందర్ రెడ్డి, నరసింహారెడ్డి, తిరుపతిరెడ్డి, నరేష్, రంజిత్, రమేష్, ప్రవీణ్ రెడ్డి, దక్షిణ్ రెడ్డి, లక్ష్మణ్, కార్తీక్, కరుణాకర్, రాజు, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే తనయుడు

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో శుక్రవారం పరిపాటి సంతోష్ రెడ్డి కుమార్తె ప్రథమ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి కుమారుడు పునీత్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం పునీత్‌రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సరిపాటి సుధాకర్ రెడ్డి, ఎంపీపీ దేశీటి సిద్ధిరాములు, కల్వకుంట పిఎసిఎస్ చైర్మన్ కొండల్ రెడ్డి, అబ్దుల్ అజీజ్, పంగ రాజు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డి దుర్గయ్య, ఎల్లం యాదవ్, మావురం రాజు, రంజిత్ గౌడ్, మోహన్ రెడ్డి, రవి నాయక్ పాల్గొన్నారు.

హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో జాబ్ మేళా

నవ తెలంగాణ-మెదక్ టౌన్

ఇంటర్ విద్యార్థులకు హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ద్వారా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మే 16న సాఫ్ట్ వేర్ రంగంలో ఉద్యోగ మేళ నిర్వహించనున్నట్లు ఇంటర్మీడియట్ నోడల్ అధికారి సత్యనారాయణ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టెక్ బి ఈ ప్రోగ్రాం కొరకు 2022-23 ఎంపీసీ, ఎంఈసిలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు మే 16న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాబ్‌మేళాను నిర్వహించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు హెచ్‌సీఎల్ ప్రతినిధి (8074065083 / 94935 53821)ని సంప్రదించాలని పేర్కొన్నారు.

లారీలు రాక.. రైతన్నల ఆందోళన

- మండల వ్యాప్తంగా లారీల కొరత తీవ్రతరం
- ట్రాన్స్ పోర్టు అధికారుల నిర్లక్ష్యమే కారణం
- రోజుల తరబడి నిలిచిన వరిధాన్యం కుప్పలు
- రైతుల నిలదీతతో తల పట్టుకుంటున్న సొసైటీ సిబ్బంది



నవతెలంగాణ- కౌల్దారం

ఉన్నతాధికారులు చేసిన తప్పులకు కిందిస్థాయి అధికారులు తల పట్టుకునే పరిస్థితులు ఏర్పడ్డాయి. సివిల్ సప్లై, ట్రాన్స్‌పోర్టు అధికారుల సమన్వయ లోపం కారణంగా లారీల కొరత ఏర్పడిందని కిందిస్థాయి సిబ్బంది నుంచి సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. కౌల్దారం మండల వ్యాప్తంగా 7 సహకార సంఘాలు, 3 ఐకేపీ కేంద్రాలు, 2 రైతు సేవాకేంద్రాలు ఉన్నాయి. ఇందులో భాగంగా రైతులు



కష్టపడి పండించిన ధాన్యం కుప్పలు కల్లాల్లో ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. వీటిని పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ఇటీవల ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో భాగంగా కొంతమేరకు సిబ్బంది ధాన్యాన్ని తూకం వేసి మరి కొన్ని చోట్ల ధాన్యం తూకం వేయకుండా నిలిపివేశారు. ఇదేమిటని రైతులు ప్రశ్నిస్తే లారీల కొరత తీవ్రంగా ఉందని తూకం వేసిన బస్తాలు లోడింగ్, అన్ లోడింగ్ అయిన తర్వాత మిగతా ధాన్యాన్ని తూకం వేస్తామని సహకార సంఘం సిబ్బంది చెబుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనంతటికీ కారణం సివిల్ సప్లై, ట్రాన్స్‌పోర్టు అధికారుల నిర్లక్ష్యమేనంటూ రైతులు ఆరోపిస్తున్నారు. ఓ పక్క ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడుతుండడంతో రైతులు భయభ్రాంతులకు గురవుతున్నామని తెలిపారు. దీంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కుమిలిపోతున్నారు. లారీల కొరతపై కిందిస్థాయి సిబ్బంది ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికీ సరైన స్పందన లభించకపోవడం దురదృష్టకరంగా మారిందని చెప్పుకోవచ్చు. ఈ నేపథ్యంలో రైతులే స్వయంగా ప్రైవేటు లారీలను వెతుక్కునే పనిలో పడ్డారు. మిల్లర్లు పంపే లారీ కోసం పడిగాపులు పడలేక రైతులు రహదారిపై ఉన్న లారీ యజమానులను, డ్రైవర్లను వేడుకుంటున్నారు.

వడ్లు తూకం వేసి వారం రోజులైంది

యాదగిరి, రైతు పైతర



వడ్లు తూకం వేసి వారం రోజులైనా లోడింగ్ చేస్తలేరు. రోజుల తరబడి కల్లాల్లోనే పడుకోవాల్సి వస్తుంది. అధికారులు స్పందించి లారీలు పంపాలి.

లారీలు వస్తలేవు

కిషన్, రైతు పైతర



లారీలు రాకపోవడంతో వడ్లు నింపుతలేరు. సొసైటోళ్లను అడిగితే ట్రాన్స్ పోర్టు లారీలు రావడం లేదని చెబుతున్నారు. వర్షం వస్తే అంతే సంగతి లారీలు పంపాలని కోరుతున్నాం.

అధికార పార్టీ నాయకులకే లారీలు

శేఖర్, రైతు పైతర



సొసైటీకి వచ్చిన లారీలను ఫోన్ల మీద అధికార పార్టీ నాయకులకే పంపుతుండ్రు. ఇలా చేస్తే రైతుల పరిస్థితి ఏంటి.? అధికారులు రైతులను ఆగం చేస్తుండ్రు. ఇప్పటికైనా మా బాధను పట్టించుకోండ్రి.

మన ఊరు మనబడి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

జెడ్పి సీఈవో వెంకట శైలేష్

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్



మన ఊరు మనబడి పథకం ద్వారా ఎంపికైన ప్రభుత్వ పాఠశాలల్లో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జెడ్పి సీఈవో వెంకట శైలేష్ అన్నారు. శుక్రవారం పెద్ద శంకరంపేటలోని ఎంపీడీవో కార్యాలయంలో డిపిఓ సాయిబాబా, మండల ప్రత్యేక అధికారి రవి ప్రసాద్, ఎంపీపీ జంగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెద్ద శంకరంపేట, రేగోడు మండలాల్లో మన ఊరు మనబడి పథకం కింద ఎంపికైన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సర్పంచులు, విద్యా కమిటీ చైర్మన్‌లతో సమావేశం నిర్వహించారు. పాఠశాల వారీగా ఆయా పాఠశాలలో ఇప్పటివరకు జరిగిన పనుల వివరాలను ప్రధానోపాధ్యాయులను జెడ్పి సీఈవో వెంకట శైలేష్ అడిగి తెలుసుకున్నారు. పెద్ద శంకరంపేట మండలంలో 16 పాఠశాలలు మన ఊరు మనబడి పథకం కింద ఎంపికయ్యాయని ఆయా పాఠశాలలో తొందరగా మరుగుదొడ్లు, కరెంటు పనులు ట్యాంకు ద్వారా నీటి సరఫరా తదితర పనులను వెంటనే పూర్తి చేయాలని జెడ్పి సీఈవో ఆదేశించారు. పంచాయతీరాజ్ అధికారుల పనితీరు సరిగా లేదని, పనులు జరుగుతున్న సమయంలో ఆయా ప్రదేశాలకు వచ్చి చూడడం లేదని పలువురు ప్రజాప్రతినిధులు అధికారులకు విన్నవించారు. పంచాయతీ రాజ్ అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము చేసిన పనులకు ఇప్పటివరకు బిల్లులు రావడం లేదని దీంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని పలువురు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి స్పందించిన జడ్పీ సీఈఓ బిల్లులు తొందరగానే వస్తాయని, పనులను మే 31వ తేదీ లోగా పూర్తిచేసి, పాఠశాల ప్రారంభమయ్యే లోపు అన్ని పనులు పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్, ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా, మండల విద్యాధికారి బుచ్చానాయక్, వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్, మండల రైతు బంధు అధ్యక్షుడు సురేష్ గౌడ్., ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యా కమిటీ చైర్మన్ లు ఆయా గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

18న ఆత్మీయ సమ్మేళ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-టేక్మాల్



ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆదేశాల మేరకు ఈ నెల 18వ తేదీన నిర్వహిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోరారు. శుక్రవారం పాల్వంచ బొడ్మట్ పల్లి గ్రామాల్లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విక్రం గౌడ్, పీసీఎస్ చైర్మన్ యశ్వంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ముక్తార్, రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు సాయిలు, రమేష్ నాయక్, సర్దార్, ఆచనపల్లి రాజన్న, మాజీ ఎంపిటిసి శిద్దన్న, మానయ్య, పాల్వంచ సర్పంచ్ శివకుమార్, సర్మనికుంట, సర్పంచ్ రాజు, సీనియర్ నాయకులు మొగులయ్య, ఏఎంసి డైరెక్టర్ శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఈశ్వరప్ప, రాజేశ్వర్ గౌడ్, గొల్ల విట్టల్, సిహెచ్ శంకర్, షాబుద్దీన్, భూషణం, సందీప్, సాయిబాబు మహేందర్ గంగయ్య పాల్గొన్నారు.

ఎర్రకుంటను కబ్జా చేసిన పౌల్ట్రీ ఫార్మ్ యజమానులు

పట్టించుకోని రెవెన్యూ అధికారులు
పట్టించుకోవాలని రైతుల వేడుకోలు

నవతెలంగాణ-నిజాంపేట



రైతులకు పుష్కలంగా నీరు అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను కొంత మంది తుంగలో తొక్కుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. కొందరు పౌల్ట్రీ ఫామ్ అధికారులు చెరువులను కబ్జాలు చేస్తున్నారని ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర పౌల్ట్రీ ఫామ్ యజమానులు నిజాంపేట మండల కేంద్రంలోని ఎర్ర చెరువు (ఎర్ర కుంట)ను కబ్జా చేస్తున్నారని రైతులు మొరపెట్టుకున్నప్పటికీ రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కబ్జాలకు గురైన ఎర్ర చెరువు (ఎర్రకుంట) దాదాపుగా రెండు ఎకరాల వరకు ఉంటుందని, దానిని వెంటనే రెవిన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవాలని మండల రైతులు వేడుకుంటున్నారు. నిజాంపేటలోని అనేక కుంటలు కబ్జాలకు గురవుతున్నాయని, రెవెన్యూ అధికారులు మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని కుంట చుట్టుగల రైతులు రెవెన్యూ అధికారులకు మొరపెట్టుకున్నప్పటికీ స్పందించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రెవెన్యూ యాక్ట్ ప్రకారం కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు వేడుకుంటున్నారు సంబంధిత అధికారులు, జిల్లా కలెక్టరు వెంటనే స్పందించి కబ్జాకు గురైన ఎర్ర చెరువును విడిపించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. రెవెన్యూ అధికారులు పట్టించుకోని ఎడల, త్వరలో సంబంధిత జిల్లా కలెక్టర్‌కు నేరుగా ఫిర్యాదు చేస్తామన్నారు.

రూపాయి ఖర్చు లేని కంటి వెలుగు పథకం

నవతెలంగాణ -సిద్దిపేటరూరల్



రూపాయి ఖర్చు లేకుండా అందుత్వ నిర్మూలన కోసం కంటి వెలుగు పథకాన్ని కెసిఆర్ ప్రవేశపెట్టారని సర్పంచ్ ఏర్వ రమేష్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట రూరల్ మండలం పరిధిలోని రాఘవపూర్ గ్రామంలో రెండవ విడత ఉచిత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శరీర అవయవాలలో అతి ముఖ్యమైనది కన్ను కాబట్టి ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టిలోపం నివారణ అరికట్టాలని ఉద్దేశంతో రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా మన ఇంటి వద్దకే వచ్చి కంటి పరీక్షలు చేసి అవసరమైతే ఆపరేషన్లకు కూడా ఉచితంగానే చేస్తారని అన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కంటి వెలుగును ప్రవేశపెట్టిన ఘనత కెసిఆర్ అని అన్నారు. దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రామచందర్ రావు, ఎంపీడీవో సమ్మిరెడ్డి, ఎంపీఓ హరిప్రసాద్, ఉపసర్పంచి కనుక రాజు, వార్డు సభ్యులు వెంకటేష్, ఏఎన్ఎం, అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

సుడా స్థలాలను నిరుపేదలకు అందించాలి

నవ తెలంగాణ - సిద్దిపేట



సుడా ఆధ్వర్యంలో త్వరలో వేలం వేయనున్న స్థలాలను నిరుపేదలకు అందించాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ కోరారు. శుక్రవారం సిద్దిపేటలో మాట్లాడుతూ నిరుపేదలకు ఇల్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి వారికి అండగా ఉండాల్సిన ప్రభుత్వం వారిని పట్టించుకోవడం లేదని అన్నారు. సుడా ఏర్పాటు కాకముందు ఆ స్థలాలు తహశీల్దార్ పరిధిలో ఉండాల్సినవని అలాంటి వాటిని సుడాకు అప్పగించి, సుడా అమ్ముకోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేదలకు స్థలాలను అందించకుండా ప్రభుత్వం వేలం ఎందుకు వేస్తున్నారో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అర్హులైన నిరుపేదలకు స్థలాలను అందించకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ స్థలంలో నిరుపేదలు పాగా వేస్తారని అన్నారు. సుడా ఆధ్వర్యంలో విభజన ప్లాట్లను ఎవరు కొనవద్దని, ఒకవేళ కొన్నట్లయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వాటిని తిరిగి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన అధికారులు ఆ పార్టీ నాయకులకు తొత్తులుగా మారారని, పద్ధతి మార్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తప్పెట శంకర్, యువజన పట్టణ అధ్యక్షులు గయాజుద్దీన్, యువజన నాయకులు బైరి సాయి కిరణ్ పాల్గొన్నారు.

15 నుంచి సీఎంకప్ క్రీడా పోటీలు

నవతెలంగాణ-దుబ్బాక



ఈ నెల 15 నుంచి జరగబోయే సీఎం కప్ క్రీడా పోటీలకు ఔత్సాహితులైన యువతి, యువకులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, ఎంపీడీఓ వేలేటి భాస్కర శర్మ కోరారు. శుక్రవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొత్త పుష్పలత అధ్యక్షతన మున్సిపల్,రెవిన్యూ,పోలీసు, విద్యాశాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ,ఈ నెల 15,16,17 తేదీల్లో దుబ్బాక పట్టణ కేంద్రంలోని "వెంకటేశ్వర బీపీఇడి కళాశాల" క్రీడా ప్రాంగణంలో కబడ్డీ, ఖోఖో,వాలీబాల్,అథ్లెటిక్స్ క్రీడలను నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడల్లో గెలుపొందిన వారికి షీల్డులు,మెడల్స్ అందజేయడం జరుగుతుందని,అలాగే వారిని మండలస్థాయి నుండి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికచేయడం జరుగుతుందన్నారు.దుబ్బాక మున్సిపాలిటీ,మండలంలో ఆసక్తి కల్గిన వారు ఎంట్రీ ఫారాలతో పాటు ఆధార్ కార్డ్ జిరాక్స్ ను జతపర్చి ఈనెల 14 సాయంత్రంలోగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తమ పేర్లను నమోదు చేయించుకోవాలని సుచించారు.జెడ్పీటిసి కడ్తాల రవీందర్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి,తహశీల్దార్ ఎండి.సలీమ్ మియా,ఎంఈవో జోగు ప్రభుదాస్,ఎస్ఐ బి.మహేందర్,పీఈటీలు,పలువురున్నారు.

కంటి చూపు దేశానికి వెలుగు

నవతెలంగాణ- గజ్వేల్



మనిషికి కంటి చూపు దేశానికి వెలుగు ఇస్తుందని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ , ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి, జెడ్పిటిసి పంగ మల్లేశం, ఎంపీటీసీ రాజిరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కృష్ణా గౌడ్, మండలం పార్టీ అధ్యక్షులు బెండ మధు, ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మైనార్టీ నాయకులు హైమద్ పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ

నవతెలంగాణ-మర్కుక్



మండల కేంద్రమైన మర్కుక్ గ్రామంలో గత మూడు రోజులుగా శ్రీ సంకట విమోచన హనుమాన్ విగ్రహప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు అత్యంత వైభవంగా జ్ఞాన గుణ సాగర చారిట్రబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించారు. సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. పురోహితులు అప్పాల మాధవ శర్మ, బావానంద శర్మ,కార్తీక్ శర్మ మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి,ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు హాజరయ్యారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి, మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్,జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి,ఎంపీటీసి ఫోరం మండలాధ్యక్షులు రాజమైన కృష్ణ యాదవ్, నాచారం ఆలయ చైర్మన్ హరి పంతులు, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మదాసు శ్రీనివాస్, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి,బీఆర్ఎస్ నాయకులు చంద్రమోహన్ రెడ్డి, బెండ మధు,నాచారం ఆలయ మాజీ చైర్మన్ కోట్యాల యాదగిరి, జ్ఞాన గుణ సాగర చారిట్రబుల్ చైర్మన్ సాయిని మహేష్, మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్,క్రిషి పామ్స్ అదినేత అమరసింహా,ఇనకొండ చంద్రారెడ్డి, ఎంపీటీసి సాయిరెడ్డి చైతన్య శంకర్ రెడ్డి, రంగనాయక స్వామి ఆలయ చైర్మన్ టి.బిక్షపతి, అత్మకమిటి డైరెక్టర్ యావగారి సంతోష్‌రెడ్డి తదితరులున్నారు

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి



నవతెలంగాణ-సంగారెడ్డి

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ఉదయం 5 నుంచి 9 గంటల వరకు స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు సమ్మె నిర్వహించారు. కార్మికులు 5 గంటలపాటు సమ్మెతో దిగివచ్చిన మున్సిపల్ అధికారులు కార్మికుల సమస్యలు పరిష్కారం చేస్తామని అధికారుల హామీతో సమ్మె విరమించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి మాట్లాడుతూ పేరుకే గ్రేడ్‌వన్ మున్సిపాలిటీ కార్మికుల సమస్యలు మాత్రం పట్టించుకోకపోవడం చాలా దారుణమన్నారు. 'కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అడగడానికి వెళ్తే కమిషన్ మాత్రం అందుబాటులో ఉండడు. మరి మేము ఎవరికీ చెప్పుకోవాలి. ఎక్కడ ఉన్నాడు ఎప్పుడు వస్తాడో? ఎప్పుడు పోతాడో తెలియక కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు' అని అన్నారు. కార్మికులకు మున్సిపల్ అధికారుల వేధింపులు ఎక్కువగా అయ్యాయన్నారు. కార్మికులకు గత ఐదు నెలల నుండి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం లేకపోవడం చాలా దారుణమన్నారు. కార్మికులకు యూనిఫామ్, సబ్బులు, కొబ్బరినూనె, చెప్పులు, చీపురు కట్టలు పారలు లేక కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకపోతే భవిష్యత్తులో పోరాట నిర్వహిస్తామని అన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో నిరువాధిక సమ్మె నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. యూనియన్ నాయకులు శ్రీనివాస్, యాదయ్య, లక్ష్మీనారాయణ, నర్సింలు మహేష్, గౌతమ్, వెంకట్ సువర్ణ, ఎల్లమ్మ, ప్రమీల మంజుల, లక్ష్మీ, వీరమని రాజు, రంగీత, రేణుక, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సీబీఎస్సీ పదోతరగతి ఫలితాల్లో విజయకేతనం ఎగురవేసిన సెయింట్ పీటర్స్

నవతెలంగాణ-సంగారెడ్డి



సీబీఎస్సీ పదోతరగతి ఫలితాల్లో సంగారెడ్డి గణేష్‌నగర్‌లో గల సెయింట్ పీటర్స్ పాఠశాల విజయకేతనం ఎగరవేసిందని చైర్మన్ ఈ.ఆంథోనీరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 100 శాతం ఉత్తీర్ణతతో పాటు 500 మార్కులకుగాను 482, 481 సాధించి పట్టణంలోనే మొదటి, ద్వితీయ స్థానాలు పాఠశాల విద్యార్థులు సాధించారని అన్నారు. పరీక్షల్లో హాజరైన 119 మంది విద్యార్థులకు గాను పదిమందికి 90 శాతం ఆపై ఉత్తీర్ణత సాధించారని పాఠశాలకు ఎంత గర్వకారణమని అభినందించారు. ఈ విజయానికి కృషిచేసిన ఉపాధ్యాయ బృందానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అభినందనలు తెలిపిన వారిలో కరస్పాండెంట్ రవికుమార్, ప్రిన్సిపాల్ మరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ మహేందర్ పాల్గొన్నారు.

ఎంఈఓ యాదవరెడ్డికి శుభాకాంక్షలు

నవతెలంగాణ-తొగుట



మండలంలో పదో తరగతి విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాదించడం గొప్ప విషయమని పీఆర్టీయూ మండల అధ్యక్షుడు పి.రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మండల వనరుల కేంద్రంలో ఎంఈఓ యాదవ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో 18 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించడంతో వచ్చే విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఎంతో స్ఫూర్తి కలిగిస్తుందన్నారు.వారి కృషి,పట్టుదలకు పిఆర్టియు మండల శాఖ పక్షాన మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపామన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల ప్రధాన కార్య దర్శులు కనకా రెడ్డి,రాష్ట్ర బాధ్యులు మల్లారెడ్డి,హనుమారెడ్డి,గౌరీ శంకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సురేం దర్ రెడ్డి, ఏళ్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 4

సిద్దిపేట
శనివారం 13 మే 2023

వీఓఏలపై ప్రభుత్వ నిర్లక్ష్యం సరికాదు



నవతెలంగాణ-మిరు దొడ్డి

మహిళా సంఘాల్లో అభ్యున్నతి కోసం క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వీఓఏల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని ఆ సంఘం మండల అధ్యక్షురాలు యమునా అన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో నిరవధిక సమ్మె మూడోరోజు కొనసాగుతుంది. సమ్మెలో భాగంగా స్థానికంగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వీవోఏలు తమ డిమాండ్ల వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 26 వేల వేతనంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో మహిళల అభివృద్ధి కోసం విభయాలు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివో ఏలు సత్తిరెడ్డి, లావణ్య మహేష్, లక్ష్మి, మంగమ్మ, పద్మ, సుమలత, రాణి, మహిపాల్ పాల్గొన్నారు.

ఉచిత కుట్టు శిక్షణ శిబిరం ప్రారంభం



నవతెలంగాణ-సిద్దిపేట

కల్వకుంట్ల రంగారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక రైతు బజార్ పక్కన గల కాంప్లెక్స్‌లో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ శిబిరాన్ని కల్వకుంట్ల రంగారావు ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు ప్రారంభించారు. మహిళలు దరఖాస్తులను వంశీధర్ కు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కుట్టు శిక్షణ కార్యక్రమం ఉదయం, మధ్యాహ్నం రెండు బ్యాచ్ ల వారీగా 45 రోజుల నుండి 60 రోజులు నిరంతరాయంగా నిర్వహిస్తామని శిక్షణ తెలిపారు. కాలం ముగిశాక సర్టిఫికెట్ కూడా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ మల్యాల బాలరాజు, నర్సాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ లింగం, ఇఫ్తాకర్, కొండ రాజ్ కుమార్, సజ్జు, సురేందర్ గౌడ్, ఎజాజ్ పటేల్, యూసుఫ్, ఖదీర్, శ్రీనివాస్ గౌడ్, చిన్న, అశోక్, వెంకట్,వేణు, దయాకర్ చారి, గ్యాదరి గిరి, మహేందర్, సూరి, వెంకట్ పాల్గొన్నారు.

సీపీఆర్‌లో శిక్షణ పొందిన వాలంటీర్లకు సర్టిఫికెట్ ప్రదానం



నవతెలంగాణ-చేర్యాల

సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్న చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు మండలాలకు చెందిన 17 మంది యువకులకు సిద్దిపేట సిపి శ్వేత ఆదేశాల మేరకు సీపీఆర్ నిర్వహించడంపై శిక్షణ అందించినట్లు హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా సిద్దిపేటలో శిక్షణ పొందిన 17 మంది వాలంటీర్లకు శుక్రవారం చేర్యాల పోలీస్ స్టేషన్‌లో శాలువాలు కప్పి సన్మానించి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో చేర్యాల సిఐ సత్యనారాయణ రెడ్డి, ఎస్ఐ భాస్కర్ రెడ్డి, కొమురవెల్లి ఎస్ఐ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

10 జీపీఏ సాధించిన విద్యార్థినిని సన్మానించిన సర్పంచ్



నవతెలంగాణ-కొండపాక

కుకునూరుపల్లి మండలం లకుడారం గ్రామానికి చెందిన కానుగుల అంజన కుకునూరు పల్లి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటూ పదవ తరగతిలో 10 జీపీఏ సాధించడంతో సర్పంచ్ కందూరి కనకవ్వ ఐలయ్య (బీసీ జిల్లా అధ్యక్షులు) శాలువాతో సత్కరించి విద్యార్థినికి నగదు పారితోషకం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటి వీరరాజు, రజక సంఘ గౌరవ అధ్యక్షులు రాచకొండ మహిపాల్, కంకణాల మల్లేశం, పత్తిరీ స్వామి, విద్య కమిటీ ఛైర్మెన్ చిరబోయిన సాయిలు, మాజీ వార్డు నెంబర్ ఈగ దుర్గయ్య, ఇతరులు పాల్గొన్నారు..

బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుని వివాహానికి హాజరైన ఎమ్మెల్సీ



నవతెలంగాణ-తొగుట

వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నూతన వదువరులను ఆశీర్వదించారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాదాసు అరుణ్ కుమార్ వివాహానికి హాజరైన ఎమ్మెల్సీ ఫరూక్ హుస్సేన్ వదువరులను ఆశీర్వదించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జె.రాంరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు సి.గోవర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ వి.స్వామి, మార్కెట్ డైరెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, కో అప్షన్ సభ్యులు కాళీమోద్దీన్, టీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు సిహెచ్.రాంరెడ్డి, మాజీ సర్పంచ్ పి.శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కె.రగోత్తం రెడ్డి, కె.నర్సింహారెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సాయి కుమార్, షఫీ తదితరులు ఉన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ- దౌల్తాబాద్

రోడ్డు ప్రమాదంలో ఇ టీవల మృతి చెందిన దివ్యాంగుడు వెంకటేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి ఔదార్యం చాటుకున్నారు. ఉపాధ్యాయ దంపతులు మాధవి పరశురాములు శుక్రవారం దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన దివ్యాంగుడు వెంకటేష్ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా చిన్న కుమారుడు వేదాన్ష్ పుట్టినరోజు సందర్భంగా మానవత్వంతో వెంకటేష్ కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు. వీరిది అసలే నిరుపేద కుటుంబమని, తండ్రి మరణించడంతో పిల్లలు అనాథలుగా మిగిలారన్నారు. పేదరికంలో మగ్గుతున్న చిన్నారులకు మానవతావా దులు స్పందించి వారికి సహాయం అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బైండ్ల సత్తయ్య, లింగం, పోతరాజు స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



బాణాల శ్రీనివాస్

నవతెలంగాణ-దుబ్బాక

మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ దుబ్బాక పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేయడం జరిగిందని బీఆర్ఎస్ దుబ్బాక మండల అధ్యక్షుడు బాణాల శ్రీనివాస్ తెలిపారు. దుబ్బాక పట్టణ కేంద్రానికి చెందిన వేములవాడ నవీన్ కుమార్, మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన రామవరం రమేష్ రెడ్డిలు గత కొంతకాలంగా మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై పిడిఎఫ్ పేపర్లు, వాట్సాప్ గ్రూపుల్లో ఎంపీ మనోభావాలు దెబ్బతీసే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేస్తూ దుష్ప్రచారం చేస్తున్నారని, వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు శ్రీనివాస్ వెల్లడించారు.

మృత్యువుతో పోరాడిన చిన్నారికి ఊపిరి పోసిన జీజీహెచ్ వైద్యులు

- పాము కాటు వేయడంతో స్పృహ కోల్పోయిన చిన్నారి
- వైద్యులను అభినందించిన మంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ-సిద్దిపేట

మృత్యువుతో పోరాడుతున్న ఓ చిన్నారికి పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అనుబంధ మెడికల్ కళాశాలకు చెందిన వైద్యులు ఊపిరి పోసి ఆయుష్షును ప్రసాదించారు. చిన్నారి బంధువులు, వైద్యులు తెలిపిన వివరాల మేరకు తొగుట మండలం జప్తిలింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన నీల రాములు కుమార్తె సారిక (8) ఈ నెల 1న ఇంటి వద్ద ఆడుకుంటుండగా కట్లపాము కాటు వేసింది. కాసేపటి తర్వాత గమనించిన తల్లిదండ్రులు సారికకు పాము కరిచిందని గుర్తించి సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలిస్తుండగా అపస్మారక స్థితికి చేరుకుంది. దీంతో వెంటనే పరీక్షించిన పీడియాట్రిక్ వైద్యుడు సురేష్ బాబు ఐసీయుకు తరలించి చికిత్సనందించారు. వారం రోజులపాటు ఐసీయూలో వెంటిలేటర్‌పై చికిత్స అందించి, చిన్నారి సారిక పూర్తిగా కోలుకోవడంతో 12 రోజుల అనంతరం డిశ్చార్జ్ చేశారు. ఈ సందర్భంగా పీడియాట్రిక్ వైద్యుడు సురేష్ బాబు మాట్లాడుతూ చిన్నారి సారిక దాదాపు అపస్మారక స్థితిలోకి వెళ్లిందని, దీంతో వెంటనే పరీక్షించి ఐసీయూకు తరలించి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. పాము కరవడంతో న్యూరోటాక్సిక్ దశలో చిన్నారి సారిక ఉన్నట్లు గుర్తించామన్నారు. దీంతో చిన్నారికి బ్రెయిన్‌తో పాటు నరాలన్నీ దాదాపు చచ్చుబడి పోయాయని దానికి సంబంధించిన చికిత్సను వెంటనే ప్రారంభించామన్నారు. ఏడు రోజులపాటు ఐసీయూలో సంబంధించిన క్లినికల్ చికిత్స నిర్వహించినట్లు వివరించారు. శుక్రవారం పూర్తిగా కోలుకోవడంతో డిశ్చార్జ్ చేసినట్లు తెలిపారు. చిన్నారి సారికకు వైద్య చికిత్సనందించిన బృందం సభ్యులు వైద్యులు గ్రీష్మ, రవి, వేణు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల సౌకర్యాలను మంత్రి హరీష్ రావు ఏర్పాటు చేయడంతో ఎంతోమంది చిన్నారుల ప్రాణాలను కాపాడుతున్నట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ విమలథామస్ ఆసుపత్రి సూపరింటెండెంట్ కిషోర్ కుమార్‌లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారన్నారు.

వైద్యులను అభినందించిన మంత్రి హరీష్ రావు

ఎనిమిదేళ్ల చిన్నారి సారికకు వైద్యమందించి ప్రాణాలు కాపాడిన వైద్యులను మంత్రి హరీశ్ రావు అభినందించారు.

ఓ అయ్యా ఈ భారం మోయలేం

- గ్రామ పంచాయతీ ట్రాక్టర్లను ఎంపిడిఓ రాజేష్ కుమార్‌కు అప్పగించిన సర్పంచులు
- పడకేసిన గ్రామ పంచాయతీల అభివృద్ధి జీతాలు, కరెంటు, ట్రాక్టర్ ఈఎంఐలు కట్టేది ఎలా?
- కేంద్రం నుంచి నిధులు రాక 7 నెలలు







నవతెలంగాణ -దౌల్తాబాద్

గ్రామ పంచాయతీ ట్రాక్టర్ల రుణ వాయిదాలు చెల్లించడం మా వల్ల కావడం లేదని మండలానికి చెందిన సర్పంచులు శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల గ్రామ పంచాయతీ ట్రాక్టర్లను ఎంపీడీఓ రాజేష్ కుమార్‌కు అప్పగించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ సొంతంగా గ్రామాల అభివృద్ధి కోసం ఖర్చు చేసి రావాల్సిన బకాయిల ఎంబిలు రూపంలో సంబంధిత శాఖా అధికారులకు సమర్పించి తొమ్మిది మాసాలు గడిచినా నిధులు విడుదల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పదేపదే చెబుతున్నాయని మండిపడ్డారు. అభివృద్ధికి మూల స్తంభాలు పల్లెలే అని నిరంతరం పేర్కొంటున్న నేతల హామీలు ఆచరణలో మాత్రం అమలు కావడం లేదని ఆయా గ్రామాల సర్పంచులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు .కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం,రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ కష్టాలను పట్టించుకున్న పాపాన పోవడం లేదని ఆయా గ్రామాల సర్పంచులు మండిపడుతున్నారు.

ఫ్రీజింగ్‌లో సర్పంచ్‌ల అకౌంట్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ సర్పంచులకు ప్రతి నెలా ఇవ్వాల్సిన స్టేట్ ఫైనాన్స్ రెండు నెలలు, సెంట్రల్ ఫైనాన్స్ నిధులు ఏడు నెలల నుంచి ఇవ్వడం లేదు. ఆయా జీపీల అకౌంట్లో డబ్బులు ఉన్నాయని సర్పంచులు చెక్కులను జనరేట్ చేసి, ఎస్టీవోలో జమ చేస్తే డబ్బులు క్రెడిట్ కావడం లేదన్నారు. ఈ విషయంపై ఎస్టీవో అధికారులను నిలదీస్తే అకౌంటు ఫ్రీజింగ్‌లో ఉంది సమయం పడుతుందని మాటలు చెప్పి దాటవేస్తున్నారని సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పరువు కోసం పాకులాట కొందురు సర్పంచులు పరువుకోసం పాకులాడుతూ లక్షల రూపాయలు అప్పులు చేశామని గ్రామపంచాయతీలోని మౌలిక సమస్యలు తిష్ట వేయకుండా ముందుకు సాగాలంటే అప్పు చేయక తప్పడం లేదని వారు వాపోతున్నారు. ఎన్నికల్లో ఎందుకు గెలిచామోనని ఆవేదన వ్యక్తం చేశారు.

అధికారుల నుంచి ఒత్తిడి

గ్రామాల అభివృద్ధికి స్థానిక అధికారులు మాత్రం నిత్యం పనులు చేయాలని వేధిస్తున్నారని, ఇంకెన్నాళ్లు అప్పులు తెచ్చి గ్రామాల కోసం ఖర్చు పెట్టాలని పలువురు సర్పంచులు కన్నీరు మున్నీరవుతున్నారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక పోతున్నామని చివరకు ఆత్మహత్యలే శరణమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనంతం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వినతి పత్రం అందజేయడానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

సర్పంచ్‌ను సస్పెండ్ చేయాలని డీబీఎఫ్ ఆధ్వర్యంలో పాదయాత్ర





నవతెలంగాణ-దౌల్తాబాద్:

సూరంపల్లి సర్పంచ్ నర్సింలును పదవి నుంచి తొలగించాలని, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ డిబిఎఫ్ అధ్వర్యంలో సూరంపల్లి అంబేద్కర్ విగ్రహం నుంచి దౌల్తాబాద్ అంబేద్కర్ విగ్రహం వరకు ఆరుకిలో మీటర్లు పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబెద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొనకుండా రాష్ర ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించడంతో పాటు ఉపసర్పంచ్ బొల్లం స్వామిని, వంశీ తదితర దళితులను అవమానపర్చిన సూరంపల్లి సర్‌ంచ్ నర్సింలును సర్పంచ్ పదవి నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకల్లో సర్పంచ్ ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొనక పోవడంపై సూరంపల్లి వాట్సప్ గ్రూప్‌లో ప్రశ్నించిన పాపానికి గ్రామ సర్పంచ్ పిల్లల తల్లిదండ్రులకు పొన్ చేసి సర్పంచ్ అనే స్థాయిని మరిచి బూతులు తిడుతూ మీ బతుకులు ఎంత అంటు పోలీస్ కేసులు పెడుతానని ఎస్.ఐ.,సి.ఐ,కమిషనర్‌లకు చెప్పి సంగతి చెపుతానని దళితిల కుటుంబ విషయాలలో జోక్యం చేసుకుంటున్నారన్నారు. గ్రామ సర్పంచ్‌పై ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం, ఐపీసీల కింద కేసులు నమోదు చేసినందున ఎసిపి విచారణ జరిపి సర్పంచ్‌ను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొనకుండా నిర్లక్ష్యం, వివక్ష పాటించి తిరిగి దళిత యువకులను అవమానపరుస్తూ కేసులు పెడుతానని బెదిరింపులకు పాల్పడుతున్న సర్పంచ్‌పై చర్యలు తీసుకొని, దళితులకు రక్షణ కల్పించాలని కోరారు. సర్పంచ్‌ను సస్పెండ్ చేసె వరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు. పాదయాత్రలో భాగంగా యంపిడిఓ కార్యాలయం ముందు బైఠాయించి యంపిడిఓకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం పాదయాత్రగా పోలీస్ స్టేషను కు వెళ్ళి ఎస్.ఐ ని కలిసి సర్పంచ్ ను అరెస్టు చేయాలని విన్నవించారు. అక్కడి నుంచి దౌల్తాబాద్ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. పాదయాత్రలో పాల్గొన్న మహిళలు అంబేద్కర్‌కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ పాదయాత్రలో యంఆర్పి ఎస్ మండల అధ్యక్షుడు గువ్వలేగి సాయిలు, వివిధ సంఘాల నాయకులు బ్యాగరి వేణు, బండారు లాలు, ఎల్లం, ఉపసర్పంచ్ బొల్లం స్వామి, ముత్యాల శ్రీనివాస్, ఎల్లయ్య, కనకయ్య, బొల్లం రాజేందర్, వంశీ, కుమార్, శివరాజ్, బొల్లం రాజవ్వ, దాసరి సుగుణ, ఎల్లవ్వ, మల్లవ్వ, కొముురయ్య, బొల్లంలింగం, నరెష్, మల్లష్, సైదయ్య, బందారం ఎల్లం, రాజు, బేగంపేట అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ప్రశాంత్, భూపాల్‌లు పాల్గొన్నారు. పాదయాత్రకు బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు మంకిడి స్వామి మద్దతు ప్రకటించారు.

ఆరోగ్యకరమైన అలవాట్లతో క్యాన్సర్ దూరం

- ప్రభుత్వ ఆసుపత్రి డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ రామ్మోహన్



నవతెలంగాణ-సిద్దిపేట

ఆరోగ్యకరమైన అలవాట్లతో క్యాన్సర్ రాకుండా ఉండొచ్చని ప్రభుత్వ ఆసుపత్రి డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ రామ్మోహన్ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైక్రో బయాలజీ విభాగం, శ్రీ సాయి శివాని డయాగ్నస్టిక్స్ వారితో కలిసి సంయుక్తంగా క్యాన్సర్ నివారణ అంశంపై కార్యాశాలను నిర్వహించారు. స్త్రీలకి బ్రెస్ట్ క్యాన్సర్ పరీక్ష స్వయంగా చేసుకునే విధానం గురించి కళాశాల మహిళా సిబ్బందికి మరియు విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో జీవన విధానం ద్వారా ఎన్నో రకాల క్యాన్సర్లు వస్తున్నాయని, కానీ భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. ఆరోగ్యకరమైన మంచి అలవాట్ల , జీవనశైలి రూపొందించుకుంటే క్యాన్సర్ ను పూర్తిగా తొలగించవచ్చని అన్నారు. సూక్ష్మ జీవ శాస్త్ర విభాగం మరియు శ్రీ సాయి శివాని డయాగ్నస్టిక్స్ మధ్య పరస్పర సహకార ఒప్పందం లో భాగంగా నిర్వహించిన ఈ కార్యశాల విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ తెలిపారు. సూక్ష్మ జీవ శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి పల్లవి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. హుస్సేన్, అకడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ గోపాల సుదర్శనం, ఐక్యుఏసి కో ఆర్డినేటర్ డాక్టర్ మధుసూదన్, ఆకాడమిక్ సెల్ బాధ్యులు డాక్టర్ భవాని శ్యాంసుందర్, మల్లేశం, మహేందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ యువజన కాంగ్రెస్ నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాష్ట్ర యూత్ జోడో బూతు జోడో రాష్ట్ర ఇంఛార్జి శ్రీనివాస్ యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం హుస్నాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్వర్యంలో యూత్ జోడో బూత్ జోడో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఇంఛార్జి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ని అన్ని మండలాలలో ప్రతి గ్రామంలో బూత్ స్థాయి సమావేశం నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, యువత రాజకీయంగా ఎదగాలంటే అది కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమన్నారు . రానున్న ఎన్నికల్లో యువత పాత్ర ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కాంతల శివారెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి మండ సుమన్, సిద్దిపేట నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వహబ్, హుస్నాబాద్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కుమార స్వామి, జిల్లా కార్యదర్శి జవహర్,నియోజవర్గ కార్యదర్శులు పోగుల కుమార్, సతీష్, వివిధ మండల అధ్యక్షులు పోచవేని శ్రీశైలం, దూలం శ్రీనివాస్, హుస్నాబాద్ పట్టణ అధ్యక్షులు చెన్న వేణి విద్యాసాగర్, యువజన కాంగ్రెస్ నాయకులు సంతోష్ రెడ్డి, రెడ్డి యాదగిరి, బోయినీ వేణు, మాడుగుల చింటూ, ఎర్రోళ్ల చైతన్య, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్, కమలసన్, అనిల్, రమేశ్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

యువత స్వయం ఉపాధిపై మొగ్గు చూపాలి

- రాష్ట్ర ఎఫ్డిసి చైర్మన్ ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో యువకులు సందీప్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన ఆరోమా గార్డెన్ ను శుక్రవారం సందీప్ రెడ్డి తో కలిసి తెలంగాణ రాష్ట్ర ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ జగదేవపూర్ మండల కేంద్రం లో ఇప్పటి వరకు ఒక మంచి భోజనం అందించే హోటల్ లేదు అన్నారు. మంచి భోజనం ఆరోమా గార్డెన్ కస్టమర్ లకు అందించాలని సందీప్ రెడ్డికి తెలిపారు. నిత్యం ప్రజలకు నాణ్యమైన భోజనం సరసమైన ధరలకు అందించి ప్రజల మన్ననలను పొందాలన్నారు. యువకులు స్వయంగా ఉపాధి అవకాశాలను వెతుక్కోవలని అన్నారు. సొంతంగా వ్యాపారాలు ప్రారంభించి వ్యాపార పరంగా రాణించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ బలేశం గౌడ్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్ గౌడ్, బీఆర్ ఎస్ మండల పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, పీర్లపల్లి సర్పంచ్ యాదవ రెడ్డి,ఉప సర్పంచ్ మల్లేశం, వార్డ్ సభ్యులు మహేష్, నాయకులు మహేందర్, నర్సింలు, కొంపల్లి శ్రీను,కరుణాకర్, సంతోష్ రెడ్డి,రాజేష్, అబ్బుబాయ్,అక్కరం నర్సింలు, హన్మంత రెడ్డి, యువకులు తదితరులు పాల్గొన్నారు.



10 జీపీఏ సాధించిన విద్యార్థులను సన్మానించిన దేవి రవీందర్



నవతెలంగాణ -కొండపాక

కుకునూరుపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులైన లకుడారం గ్రామానికి చెందిన కానుగుల అంజన మాతుపల్లి గ్రామానికి చెందిన చిలువేరు అఖిలలు 10 జీపీఏ సాధించినందుకు రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దేవి రవీందర్, మాతుపల్లి సర్పంచ్ బచ్చలి మహిపాల్ శాలువాతో సన్మానించారు. ఇద్దరు విద్యార్థులకు రూ.10 వేల పారితోషకం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దేవి రవీందర్ మాట్లాడుతూ వ్యవసాయం మీద ఆధారపడి పిల్లలను చదివిస్తున్న కానుగుల నర్సింలు చిలివేరు వెంకటేశం కూతుర్లను భవిష్యత్తులో బాగా చదివించాలన్నారు. చదువు అవసరాలరీత్యా ఏదైనా ఇబ్బంది ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే చదువుకు సహకారం అందిస్తామన్నారు. రాబోవు కాలంలో బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అవరోధించాలన్నారు. కన్న తల్లిదండ్రులకు పుట్టిన ఊరుకు మండలానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.

సీఎం సహాయ నిధి పేదలకు ఆసరా



నవతెలంగాణ-మర్కుక్

సీఎం సహాయనిధి పేదలకు ఆసరానందిస్తుందని ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షులు రాజమైన కృష్ణ యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దామరకుంట గ్రామానికి చెందిన వనం కమలమ్మ కు సిఎం కెసిఆర్, మంత్రి హరిశ్ రావు సహకారం తో రూ.1.20 లక్షల సిఎం సహా నిధి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో సర్పంచ్ గాయత్రి బాలనర్సయ్య, ఉప సర్పచ్ ఆంజనేయులు, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు బి.మహేష్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంతోష్, వెంకటేష్, బి. రాజు,ఎం.డీ లతీఫ్, నాయకులు ,తదితరులున్నారు.

15నుంచి సీఎం కప్ క్రీడలు



నవతెలంగాణ-గజ్వేల్

ఈనెల 15 నుంచి 17 వరకు ముఖ్యమంత్రి కేసీఆర్ కప్పు క్రీడలను నిర్వహిస్తున్నట్లు గజ్వేల్ మండల పరిషత్ అధ్యక్షురాలు దాసరి అమరావతి తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహిళలు, పురుషులు ఈ క్రీడల్లో పాల్గొనవచ్చు అని 15 సంవత్సరాల నుండి 36 సంవత్సరాల మధ్య గల వారికి అవకాశం ఉంటుందన్నారు. వాలీబాల్, ఫుట్బాల్, కబడ్డీ, కోకో, తదితర క్రీడలు నిర్వహిస్తున్నట్లు ఆమె చెప్పారు. ఈనెల 15న ప్రజ్ఞాపూర్ పాఠశాలలో కబడ్డీ, కోకో నిర్వహిస్తున్నట్లు ఆమె చెప్పారు. 16 ,17తేదీన రోజు పాలిటెక్నిక్ లో క్రీడలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. హై జంప్ లాంగ్ జంప్ క్రీడలు కూడా నిర్వహిస్తున్నామన్నారు. ఫుట్బాల్, వాలీబాల్ ఐటీసీ భవనం వద్ద, మినీ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామానికి ఒకటే టీము, మున్సిపాలిటీలో సైతం ఒకటే టీం కు అనుమతి ఇస్తామన్నారు. క్రీడల్లో పాల్గొన్న వారు ఆధార్ కార్డు తీసుకొని మండల విద్యాధికారి సునీత, ఎంపీడీవో మచందర్, పీటీలు రాజిరెడ్డి9701399639 ఫోన్ చేయాలని ఆమె తెలిపారు.

ప్రజలు సుభిక్షంగా ఉండాలి



నవతెలంగాణ-తొగుట

పాడి పంటలతో నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని వెంకట్రావు పేట గ్రామంలో ముది రాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ పెద్దిరాజుల వార్షికోత్సవం సందర్భంగా గురువారం రాత్రి పెద్ద మ్మ ను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం తీసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం అకాల వర్షాలతో నేల పాలైందన్నారు.అకా ల వర్షాలతో రైతులు నష్టాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బండ కాడి గణేష్,ముదిరాజ్ సభ్యులు వోలపు నారాయణ,పంది నర్సింలు,బెజ్జనమైన అనిల్, బెజ్జనమైన రాములు,మిద్దె సంతోష్ తదితరులు ఉన్నారు.

మండల స్థాయిలో సీఎం కప్ క్రీడలు

నవతెలంగాణ-నంగునూరు

మండల స్థాయిలో ముఖ్యమంత్రి కప్ క్రీడలు నిర్వహించనున్నట్లు ఎంపీపీ జాప అరుణాదేవి, ఇంచార్జి ఎంపీడీవో వేణుగోపాల్ తెలిపారు.మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు ఈ క్రీడల్లో పాల్గొనేలా చూడాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ క్రీడ పోటీలు చేపడుతున్నట్లు తెలిపారు.మండల స్థాయిలో కబడ్డీ, ఖోఖో,వాలీబాల్,ఫుట్ బాల్, తదితర అథ్లెటిక్ పోటీలు జరుగుతాయన్నారు. గ్రామస్థాయిలో 15 నుంచి 36 సంవత్సరాల యువత, యువకులు ఈ క్రీడల్లో పాల్గొనే అవకాశం ఉందని చెప్పారు. ఈ నెల 14 వరకు పేర్లను గ్రామపంచాయతీ, మండల స్థాయిలో నమోదు చేయవలసిందిగా సూచించారు.ఈ క్రీడా కార్యక్రమం 15,16,17వ తేదీల్లో నంగునూరు మండలం నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతాయన్నారు. నంగునూరు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశి రెడ్డి ఆధ్వర్యంలో ఈ క్రీడలు నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా కోరారు.

15నుంచి సీఎం కప్ క్రీడోత్సవాలు



నవతెలంగాణ-చేర్యాల

ఈ నెల 15 నుండి17 వరకు సీఎం కప్ మండల స్థాయి క్రీడోత్సవాలను చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలోని క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ తెలిపారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మండల, జిల్లా స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే మండలంలో నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ క్రీడలు 15న ప్రారంభమై 17న ముగుస్తాయని,సీఎం కప్ లో అథ్లెటిక్స్, వాలీబాల్, కోకో, కబడ్డీ, ఫుట్ బాల్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని ప్రతి గ్రామం నుంచి సంబంధిత ఆటలకు సంబంధించిన ఒక్కొక్క టీం రావాలని, మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను గుర్తించి జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుందని తెలిపారు. ఎంపిటిసిలు,సర్పంచ్ లు వారి వారి గ్రామాల్లో యువతను ప్రోత్సహించి మండల స్థాయిలో నిర్వహిస్తున్న ఈ పోటీలకు పంపించాలని కోరారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల స్థాయి క్రీడా కమిటీకి చైర్మన్ గా ఎంపీపీ, డైరెక్టర్లుగా జెడ్పిటిసి,తహసీల్దార్, ఎస్ఐ, ఎంఈఓ, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ ,పి ఈ టి ఉంటారన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో తారిక్ అన్వర్, ఎంఈఓ మొగుళ్ల నరసింహారెడ్డి, తహసిల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్ పాల్గొన్నారు.

కర్ణాటకలో అధికారం కాంగ్రెస్‌దే



పీసీసీ డెలిగేట్ మాదాటి జస్వంత్ రెడ్డి

నవతెలంగాణ- గజ్వేల్

ఇటీవల జరిగిన కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానున్నట్లు ఎగ్జిట్ పోలు ఇప్పటికే ప్రకటించినట్లు పీసీసీ డెలిగేట్ సభ్యులు మాదాటి జస్వంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ఇంటిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కర్ణాటకలో బీజేపీ, తెలంగాణలో టీఆర్ఎస్ తో ప్రజలు అనేక ఇబ్బందులు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగానే బిజెపిని కర్ణాటకలో దెబ్బ కొడుతున్నారని ఆయన తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం కోస్తే తెలంగాణ రాష్ట్రంలో ఆ ప్రభావం చూపుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కర్ణాటక రాష్ట్ర ప్రజలు దశాబ్దాల కాలంగా బీజేపీ ప్రభుత్వం వల్ల చాలా నష్టపోయారని ఓటు ద్వారా బిజెపికి బుద్ధి చెబుతున్నారు. గత 9 సంవత్సరాలుగా తెలంగాణ ప్రాంతంలో కూడా కేసీఆర్ పై ఇక్కడి ప్రజలు అగ్రహంతో ఉన్నారని మూడు నాలుగు నెలల్లో జరిగే తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం వచ్చేస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబాన్ని ఇంటికి పంపడమే ఇక్కడ ప్రజల లక్ష్యమన్నారు. గజ్వేల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే గజ్వేల్ అభివృద్ధి జరిగిందని ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు అస్గర్ తదితరులు ఉన్నారు.

హనుమాన్ స్వాములకు ముత్యాల తలంబ్రాల అందజేత



నవ తెలంగాణ- గజ్వేల్

200 మంది హనుమాన్ దీక్ష స్వాములకు భద్రాచల దేవస్థాన ముత్యాల తలంబ్రాలను శుక్రవారం కేసరి హనుమాన్ దేవాలయంలో శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామ కోటి రామరాజు అందజేశారు. కార్యక్రమంలో కేసరి హనుమాన్ దేవాలయ అధ్యక్షుడు నాయిని ప్రతాపరెడ్డి, పిచ్చయ్య, కొమురవెల్లి రమేష్, అత్తెల్లి ప్రవీణ్, వగ్గు మల్లేశం, భక్తులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ



నవతెలంగాణ-తొగుట

మృతురాలు కుటంబ సభ్యులను ఎమ్మెల్సీ ఫరూక్ హుస్సేన్ పరామర్శించారు. శుక్రవారం మండలం లోని కాన్గల్ గ్రామానికి చెందిన మహిళా మండలి తొలి అధ్యక్షురాలు తరిగొప్పుల లచ్చవ్వ కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. విషయం తెలుసుకొన్న ఎమ్మెల్సీ ఆమె కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు.ఆయన వెంట సర్పంచ్ ప్రేమల చంద్రా రెడ్డి,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీటీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



నవతెలంగాణ-తొగుట

ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఎమ్మెల్యే బీటీరోడ్డు వేయిస్తున్నారని బీజేపీ మండల అధ్య క్షుడు చిక్కుడు చంద్రం తెలిపారు. శుక్రవారం మండలంలోని ఎల్లారెడ్డిపేట, పెద్ద మసాన్ పల్లి, బండారుపల్లి మీదుగా తుక్కుపల్లి వరకు పంచా యతీ రాజ్ నిధుల ద్వారా బిటి రోడ్ నిర్మాణం పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో బీజేపీ ఉపాధ్య క్షుడు నంట స్వామి రెడ్డి, ప్రధాన కార్యదర్శి తోలు కంటి రాజు, నర్సింహారెడ్డి, బోయిని ప్రవీణ్, ఏసు దాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్‌లో శ్రీ సంకట విమోచన హనుమాన్ దేవాలయంలో వెలిసిన మహిమాన్వితమైన శ్రీరామ భక్త వీరాంజనేయ స్వామి విగ్రహ పున: ప్రతిష్ఠ శుక్రవారం రాంపూర్ పీఠా ధిపతి మాధవానంద సరస్వతి స్వామి చేతుల మీదుగా నిర్వహించారు. అనంతరం భక్తులు మాధవ నంద స్వామి ఆశీర్వాదం తీసుకున్నారు.

రైతులకు అందుబాటులో జీలుగ విత్తనాలు

నవతెలంగాణ-చేర్యాల : మండలంలోని రైతులకు జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి. అఫ్రోజ్ శుక్రవారం తెలిపారు. మండ ల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ఎదురుగా ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం 2 లో 30 కిలోల బ్యాగ్ రూ. 845 కు విక్రయిస్తున్నట్లు తెలిపారు.విత్తనాలు కావలసిన రైతులు పట్టా పాస్ బుక్, ఆధార్ జిరాక్స్ కాపీలను తీసుకొని వెళ్లాలని కోరారు

పుస్తె మట్టెల పంపిణీ



నవ తెలంగాణ-సిద్దిపేట

వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ ఇరుకుల్ల రామకృష్ణ-మమత వివాహ వార్షికోత్సవ సందర్బంగా తోడుపునూరి లక్ష్మీ- ఎల్లయ్య గార్ల సహకారంతో రవళి వివాహానికి పుస్తె మట్టెలు, చీర, గాజులు అందించినట్లు వాసవి క్లబ్స్ అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అరవపల్లి హరికిరణ్, కార్యదర్శి చకిలం రవి, పిఆర్ఓ అయిత శంకర్, సంతోష్, చందన, కిరణ్, నిఖిత, రంజిత్, సింధూజ పాల్గొన్నారు. ఇందిరమ్మ కాలనీ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక సిద్దిపేట మున్సిపల్ గోశాలలో గో సేవ నిర్వహించినట్లు వాసవి క్లబ్ రీజియన్ సెక్రెటరీ మంకాల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవులను కాపాడుకోవడం మన ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు బాలరాజు, బెజగం రాజు , కార్యదర్శి బెజగం కృష్ణమూర్తి, కోశాధికారి మనోజ్ కుమార్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

గురుకులంలో ఉత్తమ ఫలితాలు



నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో ఉన్న మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల ఇంటర్మీడియట్‌లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ సుధారాణి తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పరిధిలో ఉన్న గుండాలపల్లి మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు 99 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలిపారు. ఇందులో బాగానే అర్చన అనే విద్యార్థికి జిపిఏ 10/10, సభిహా 9.8/10, మమత 9,8/10, తబుసం9.5/10, భార్గవి 9.5/10. జేబా9.5/10. అమూల్య 9.3/10. సహిదా 9.3/10. సామాన్ 9.2/10. మహేక్ 9.0/10. అర్చన.9.0/10. సానియా బేగం 9.0/10. జాస్మిన్ 9.0/10 జిపిఏలు సాధించినట్లు ఆమె తెలిపారు. మైనార్టీ గురుకుల కళాశాలలో బాలికల విభాగంలోబైపి.973/1000. మొదటి స్థానంలో ఉండగా, నందిని 960/1000. మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. బైపిసి లో సంధ్య 973/1000. లక్ష్మి 431/470. కీర్తన 399/470. మహేశ్వరి 440/422 మార్కులు సాధించి ముందు వరుసలో ఉన్నారు.

గోవర్ధనగిరి సర్పంచ్‌కు ఎంపీ భరోసా

నవతెలంగాణ-తొగుట20

అనారోగ్యంపై చింత పెట్టుకోవద్దని, త్వరలోనే ఆరోగ్యం బాగవుతుందని ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సర్పంచ్‌కు ధైర్యం చెప్పారు. శుక్రవారం కొద్ది రోజుల నుండి గోవ ర్ధనగిరి సర్పంచ్ తోయేటి ఎల్లయ్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసిందే. మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎంపీ యశోద ఆసుపత్రికి వెళ్లి సర్పం చ్ ను పరామర్శిం చారు.ఆసుపత్రిలో అందుతున్న వైద్యంపై ఆరా తీశారు.మెరుగైన వైద్యం అందించా లని వైద్యులను కోరారు.అనారోగ్యంపై చింత పెట్టుకోవద్దని, త్వరలోనే ఆరోగ్యం కొలుకుంటుందని హితవు పలికారు.తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు.



అందరూ సుభిక్షంగా ఉండాలి

నవతెలంగాణ దుబ్బాక రూరల్ 19

హనుమాన్ అనుగ్రహం తో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని పద్మనాభుని పల్లి సర్పంచ్ కండ్లకోయ పరశురాములు అన్నారు. శుక్రవారం దుబ్బాక మండల పరిధిలోని పద్మనాభునిపల్లి గ్రామంలో హనుమాన్ స్వాములకు సర్పం చ్ భిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలాధారణ వేసిన స్వాములు పాల్గొని బిక్షను స్వీకరించారు ఈ సందర్భంగా సర్పంచ్ పరశురాములు మాట్లాడుతూ హనుమంతుని కరుణాకటా క్షాలతో గ్రామ ప్రజలతో బాగుండాలని ఆకాంక్షిం చారు. హనుమాన్ స్వరూపులైన ఈ స్వాములకు భిక్ష కార్యక్రమం నిర్వహించడం సంతోషకరంగా ఉందని సర్పంచ్ తెలిపారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్త వేముల శ్రీనివాస్, స్వాములు కరుణాకర్, కనకయ్య, అజయ్, మహేందర్ ,నవీన్ ,తదితరులు ఉన్నారు

